https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 | సంచిక 240 | కర్నూలు | ఆదివారం, 14 జనవరి 2024 | పేజీలు 9 | వెల రూ. 5,00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad






# భోగి మంటల ప్రత్యేకతే వేరు

- భోగిభాగ్యాల కోసం ప్రత్యేక పూజలు
- కూలీలకు తోచినంత దానం చేయడం పరిపాటి
- తొలిరోజు భోగి, రెండో రోజు మకర సంక్రాంతి, మూడో రోజు కనుమ, నాలుగో రోజు ముక్కనుమ
- రంగవల్లులు, పిండివంటలు, గాలిపటాలు, బసవన్నల ఆటలు, హరిదాసుల పాటలతో సంబరం



మన సంస్కృతిలో ప్రతి పండుగ సారాంశం ఇతరుల మేలు కోరడమే. పంటలు ఇళ్లకు చేరే కాలంలో వచ్చే సంక్రాంతి కూడా అలాంటిదే. రైతులు తమ పొలంలో పని చేసిన కూలీలకు, అవసరార్థులకు తోచినంత ధాన్యం ఆత్మీయంగా దానం చేస్తారు. ఈ సయయంలోనే ఊరూరా తిరిగే హరిదాసులు, గంగిరెద్దులవాళ్లు, బుడబుక్కలవాళ్లకూ ఎంతో కొంత సమర్పించుకుంటారు. సంక్రాంతి సంబరం నాలుగు రోజుల పాటు కొనసాగుతుంది. - శ్రీచక్ర, విజయవాడ

2




# పల్లెకు బయలుదేరిన పట్టణ ప్రజలు

- సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో రద్దీ
- అదనపు బస్సులు నడుతుపున్న ఆర్టీసీ
- తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు
- బోసిపోతున్న జంటనగరాలు

హైదరాబాద్, జనవరి13(శ్రీచక్ర) :

సంక్రాంతి పండుగ సందర్భంగా పట్టణ వాసులు సొంతూళ్లకు బయలుదేరారు. దీంతో నగగరాలు ఖాళీ అవుతున్నాయి. ఈ క్రమంలో బస్‌స్టేషన్లు, రైల్వే స్టేషన్లు జనంతో కిక్కిరిసిపోతున్నాయి. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్రయాణికులతో రద్దీగా మారింది. ప్రయాణికులు టికెట్ల కోసం గంటల తరబడి కౌంటర్ల వద్ద పడిగాపులు కాస్తున్నారు. ఈ నేపథ్యంలో రద్దీని తగ్గించేందుకు రైల్వే అధికారులు అదనంగా మరికొన్ని టికెట్ కౌంటర్లను ఏర్పాటు చేశారు. అదనంగా కౌంటర్లను ఏర్పాటు చేసి అందుబాటులోకి తీసుకుని వచ్చారు. అందుకుతగ్గట్లుగా సిబ్బందిని కూడా పెంచారు. రైల్వే స్టేషన్‌లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా రైల్వే పోలీసులు భద్రతను ఏర్పాటు చేశారు. రైళ్ల రాకపోకల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రయాణికులకు తెలిపేందుకు అదనంగా మరికొంతమంది అధికారులను ఏర్పాటు చేశారు. సంక్రాంతి పండుగకు ప్రజలు సొంత ఊర్లకు వెళు తుండడంతో హైదరాబాద్ ఖాళీ అవుతోంది. శుక్రవారం వేకువజామున కూడా వందలాది వాహనాల్లో పలువురు తమ సొంతూళ్లకు బయలుదేరారు. శనివారం కూడా రద్దీ కొనసాగింది. యధావిదిగానే బస్సు స్టేషన్లు, రైల్వే స్టేషన్లలో రద్దీ కనిపించింది. తెలంగాణ పల్లెలకు వెళ్లేవారు వివిధ రూట్లలో బయలు దేరారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నగరవాసులు పల్లెబాట పడుతున్నారు. దీంతో పండుగకు ఊరెళ్లే ప్రయాణికులతో రైళ్లు, బస్సులు కిటకిటలాడుతున్నాయి. హైదరాబాద్ నుంచి ఆంధ్రా ప్రాంతానికి వెళ్ళే రోడ్లన్నీ వాహనాలతో కిక్కిరిసిపోతున్నాయి. హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారిపై శనివారం వేకువ జామున భారీగా వాహనాలు నిలిచిపోయాయి. చౌటుప్పల్ మండలం పంతంగి టోల్ ప్లాజా వద్ద ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సుమారు రెండు కిలో మీటరు మేర వాహనాలు నిలిచిపోయాయి. టోల్ ప్లాజా వద్ద పది గేట్లు తెరిచినా వాహనాల రద్దీ తగ్గలేదు. ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లో టిక్కెట్లన్నీ బుకింగ్ అయ్యాయి. దూర ప్రాంత రెగ్యులర్ రైళ్లలో రెండు నెలల క్రితమే రిజర్వేషన్లు పూర్తవడంతో పాటు అదనపు ఛార్జీలతో నడిపే ప్రత్యేక రైళ్లలో సీట్లు నిండిపోయాయి. వీటిలో చాలా రైళ్లలో వెయిటింగ్ లిస్ట్ పరిమితి కూడా దాటిపోయింది. బెర్తు, సీటు దొరక్కపోయినా.. నిల్చొనైనా వెళ్దామనుకున్నా టికెట్లు బుక్ చేసుకునే పరిస్థితి లేదు. దీంతో సంక్రాంతికి సొంతూరుకు వెళ్లడమెలా అని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. సికింద్రాబాద్ తోపాటు కాచిగూడ, నాంపల్లి స్టేషన్లు సంక్రాంతికి ఊళ్లకు వెళ్లే తెలుగు రాష్ట్రాల ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి.



# నాలుగోసారి కేజ్రీవాల్‌కు ఈడీ నోటీసులు

- లిక్కర్ స్కామ్ కేసులో కీలక మలుపు

న్యూఢిల్లీ, జనవరి13(శ్రీచక్ర) :

ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్ (ఈడీ) మరోసారి విచారణకు హాజరు కావలని నాల్గవ సారి నోటీసులు జారీ చేసింది. లిక్కర్ స్కామ్ కేసులో మనీలాండరింగ్‌కు సంబంధించి ఈ నెల 18 న హాజరు కావాలని ఈడీ పేర్కొంది. గతంలో కేజ్రీవాల్ విచారణకు హాజరవ్వాలని ఈడీ మూడు సార్లు సమన్లు జారీ చేసింది. అయితే కేజ్రీవాల్ మాత్రం విచారణకు ఒక్కసారి కూడా హాజరుకాలేదు. తాజాగా జనవరి 3న మరోసారి ఈడీ సమన్లు జారీ చేసింది. తనకు ఈడీ సమన్లు జారీ చేయడంపై కేజ్రీవాల్ స్పందించారు. ఈడీ జారీ చేసిన సమన్లు చట్టవిరుద్ధమైనవి అని ఆరోపించారు. రాజకీయ కక్షతోనే సమన్లు జారీ చేశారని విమర్శించారు. జారీ చేసిన సమన్లను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల ప్రచారం నుంచి తనను దూరం చేయ్యడానికే ఈడీ సమన్లు జారీ చేసిందని విమర్శించారు.



# గోదాదేవికి కళ్యాణోత్సవాలు

- ఆండాళ్ పాశురాలే తిరుప్పావై ప్రవచనాలు
- ముగియనున్న ధనుర్మాసోత్సవాలు

2

# అశ్లీల చిత్రాలు వ్యక్తిగతంగా చూడడం తప్పుకాదు

## మద్రాసు హైకోర్టు సంచలన తీర్పు

మద్రాసు,జనవరి13(శ్రీచక్ర) :

సెల్ ఫోన్ లో చిన్నారుల అశ్లీల చిత్రాలు డౌన్ లోడ్ చేసి చూసినందుకు ఓ వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేసి మద్రాస్ హైకోర్టు ముందు హాజరు పర్చారు. ఈ కేసులో మద్రాసు హైకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. ఈ కేసును విచారించిన న్యాయస్థానం వ్యక్తిగతంగా అశ్లీల చిత్రాలు చూడడం నేరం కాదని తెలిపింది. తనపై నమోదైన కేసును క్యాన్సిల్ చేయాలని కోరుతూ అంబత్తూరుకు చెందిన యువకుడు మద్రాస్ హైకోర్టుకు వెళ్లాడు. అయితే, ఈ కేసు విచారణకు రాగా.. కోర్టుకు హాజరైన యువకుడు తాను అశ్లీల సినిమాలు చూడడం నిజమే.. కాకపోతే తాను చూసినవి పిల్లలకు సంబంధించినవి కావని మద్రాస్ హై కోర్టుకు తెలియజేశాడు. ఈ వ్యసనం నుంచి బయటపడేందుకు కౌన్సెలింగ్ తీసుకోవాలని కూడా నిర్ణయించుకున్నట్టు సదరు యువకుడు న్యాయస్థానానికి చెప్పుకొచ్చాడు. వాదోపవాదాల ముగిసిన తర్వాత ఈ కేసును కొట్టివేస్తూ న్యాయమూర్తి జస్టిస్ ఆనంద్ వెంకటేశ్ ఉత్తర్వులు వెల్లడించారు. ఇక, అశ్లీల చిత్రాలను ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకుని వ్యక్తిగతంగా చూడడంలో ఎలాంటి తప్పు లేదని.. వాటిని ఇతరులకు షేర్ చేస్తేనే నేరమని హైకోర్టు న్యాయమూర్తి పేర్కొన్నారు. 1990లలోని యువత మద్యం, ధూమపానానికి ఎలా అలవాటయ్యారో, 2కే కిడ్స్ కూడా అలాగే పోర్న్ మూవీస్ లకు బానిసలుగా మారారు అని చెప్పారు. వారిపై అనవసరంగా నిందలు మోపడం ఆపేయలి.. ఆ అలవాటు నుంచి వారు బయటపడేందుకు అవసరమైన సలహాలు ఇచ్చేంత పరిణతి ఈ సమాజానికి రావాలని కోర్టు తెలిపింది. ముఖ్యంగా స్కూల్ స్థాయిలోనే వారికి ఇలాంటి వాటిపై అవగాహన కల్పించాల్సి ఉందని న్యాయమూర్తి ఆనంద్ వెంకటేష్ తెలిపారు.



# ఊరంతా సంక్రాంతి

సంక్రాంతితో పల్లెల్లో జనాల రాకతో కళకళలాడుతున్నాయి. ఎపిలోని పల్లెల్లో ఆడపడచుల రాకతో పల్లెల్లో సందడి వాతావవరణం నెలకొంది. ఈ క్రమంలో ఇంకా కొందరు తమ స్వస్థలాలకు వెడుతూనే ఉన్నారు. జిల్లాల్లో సంక్రాంతి పండుగ సందడి మొదలైంది. ఊరూరా ఆకట్టుకునే ముగ్గులు...గ్రామాల్లో గంగిరెద్దుల సందడి...పిండివంటల వాసనలు పల్లెల్లో ప్రకృతి అందాలు మత్తెక్కించేలా ఉన్నాయి. పండుగకు తోడుగా వరుస సెలవులు రావడంతో ప్రజలం తా తమ స్వస్థలాలకు బయలుదేరారు. పండగవేళ సొంతూరులో ఉండాలన్న ఆనందంలో ప్రజలంతా బయలుదేరడంతో నగరాలు ఖాళీ అవుతున్నాయి. ఇప్పటికే విద్యాసంస్థలకు సెలవులు ఇచ్చారు. దాదాపుగా అందరూ సెలవుల్లో ఉన్నట్లుగానే ఉన్నారు. భోగి,. సంక్రాంతి,కనుమ రోజులు వరుసగా సెలవులు రావడంలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులకు మూడు రోజులు వరుసగా సెలవులు కలిసి వస్తున్నాయి. సంక్రాంతి పండుగకు ఇంటికి వెళ్లి వచ్చేందుకు సెలవులు అనువుగా ఉండడంతో.. అంతా ఊరి బాట పట్టారు.. గతానికి భిన్నంగా ఉభయతెలుగు రాష్ట్రాల్లో ఆర్టీసీ ఎలాంటి అదనపు ఛార్జీలు వసూలు చేయకుండా సర్వీసులు నడుపుతోంది. తెలంగాణలో మహిళలకు ఉచిత ప్రయాణం కలసి వస్తోంది. అయితే ప్రైవేట్ ట్రావెల్స్ వాళ్లు ఛార్జీల పేరుతో దోపిడీకి పాల్పడడం మాత్రం ఆగలేదు. ఇదే అదనుగా అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నారు. ఇకపోతే ప్రైవేట్ విమానాల ఛార్జీలు కూడా ఆకాశాన్నం టాయి. హైదరాబాద్ నుంచి రాజమండ్రి, విజయవాడ, విశాఖ పట్టణం వెళ్లాలనుకున్న వారికి చుక్కలు చూపిస్తున్నారు. భోగి, మకర, కనుమ సంక్రాంతి పండుగల సందర్భంగా కళాశాలలు, పాఠశాలలకు ప్రభుత్వం ఐదు రోజుల పాటు సెలవులు ప్రకటించింది. , ఆది,సోమవారాలు పండగ కావడంతో సెలవులు పోయాయాన్న బాధలో ఉద్యోగులు ఉన్నారు. హైదరాబాద్‌లో ఉద్యోగ రీత్యా స్థిర నివాసం ఉంటున్న వారు, ఉన్నత విద్య అభ్యసించేందుకు హైదరాబాద్ లో ఉంటున్న యువతీ యువకులు పండుగల సందర్భంగా తమ స్వస్థలాలకు చేరుకుంటున్నారు. ఈ సందర్భం గా హైదరాబాద్‌లో బస్ స్టేషన్లు, రైల్వేస్టేషన్లు ప్రయాణికులతో కిక్కిరిసి పోయాయి. పండుగకు పది రోజుల ముందుగానే రిజర్వేషన్లు చేసుకున్నారు. బస్సుల్లో సీట్లు దొరకక ప్రైవేట్ ట్రావెల్స్‌ను ఆశ్రయిస్తుండగా.. ఇదే అదనుగా భావించి ప్రైవేట్ ట్రావెల్స్ వారు ఇష్టానుసారంగా టికెట్ రేట్లు పెంచి ప్రయాణికుల నుంచి డబ్బులు దండుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. హైదరాబాద్‌తో పాటు గుంటూరు, కాకినాడ, నెల్లూరు,విశాఖ,శ్రీకాకుళం తదితర ప్రాంతాలకు ప్రత్యేక సర్వీసులు నడుపుతున్నారు. డిపోల పరిధిలో ఆయా గ్రామాలకు ప్రయాణికులను తరలించేందుకు బస్సులను సిద్ధంగా ఉంచామని.. ప్రయాణికుల రద్దీని బట్టి అప్పటికప్పుడు బస్సు సమకూరుస్తామని ఆర్టీసీ అధికారులు తెలిపారు. ప్రజల ఆదుర్దాను ప్రైవేటు ట్రావెల్స్‌వారు తమకు అనుకూలంగా మార్చుకొని భారీ ఎత్తున దోపిడీ చేస్తున్నారు. కొన్ని రూట్లలో టిక్కెట్ కంటే మూడు రెట్లు ధరలు పెంచేశారు. నలుగురు సభ్యులు ఉన్న కుటుంబం పండుగకు వూరు వెళ్లి రావాలంటే ఖర్చు తడిసి మోపెడవుతోంది. విశాఖపట్నం లాంటి సుదూర ప్రాంతాలకు వెళ్లాంటే రాను పోను బస్సుల్లో రూ.15వేల వరకు వదిలించుకోవాల్సిందే. చాలీచాలని వేతనాలతో నగరంలో బతికే చాలా కుటుంబాలు ఈ టిక్కెట్ల ధరలు భరించలేక అసలు సంక్రాంతికి ఊరెళ్లడం మానుకు నే పరిస్థితి నెలకొంది. అటు రాయలసీమ జిల్లాలకు వెళ్లాలన్నా ఇదే తీరు. అడ్డగోలుగా భారీ ఎత్తున ధరలు పెంచినా సరే నియంత్రించే వారు లేకపోవడంతో ప్రైవేటు ట్రావెల్స్ ఆగడాలకు అడ్డు లేకుండా పోయిందని ప్రయాణికులు వాపోతున్నారు. మూడు నాలుగురోజుల నుంచే తమ దందా యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. ఆర్టీసీ కూడా ప్రత్యేక బస్సులు వేసినా సరిపోని పరిస్థితి ఏర్పడింది. దీంతో పలు ప్రైవేటు ట్రావెల్స్ అడ్డగోలుగా ధరలు పెంచడం సామాన్య ప్రయాణికులకు పెనుభారంగా మారింది. చాలామంది ట్రావెల్స్ నిర్వాహకులు సీట్లను బ్లాక్ చేసి మూడింతలు, నాలుగింతల ధరలకు విక్రయిస్తున్నారు. ఆన్‌లైన్‌లో బస్సుల టిక్కెట్లు విక్రయించే పోర్టళ్లకు ఎలాంటి నియంత్రణ ఉండటం లేదు. అప్పటికప్పుడు ఇవి అడ్డగోలుగా ధరలు పెంచి విక్రయిస్తున్నాయి. వారాంతం కోసం ముందే పెద్దఎత్తున టిక్కెట్ల ధరలు పెంచి సీట్లను విక్రయించడానికి పక్కా ప్రణాళిక రూపకల్పన జరిగిపోయింది. బహిరంగంగా దోపిడీ చేస్తున్నా సరే.. సంబంధిత అధికారులకు చీమ కుట్టినట్లైనా లేకపోవడం గమనార్హం. భారీ ఎత్తున ధరలు పెంచినా సరే నియంత్రించే వారు లేకపోవడంతో ప్రైవేటు ట్రావెల్స్ ఆగడాలకు అడ్డు లేకుండా పోయిందని ప్రయాణికులు వాపోతున్నారు. ప్రైవేటు ట్రావెల్స్‌కు బాగా కలిసొచ్చినట్లైంది. జిల్లాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులంతా గురువారమే స్వగ్రామాలు, ప్రాంతాలకు బయలు దేరారు. దీంతో ప్రధాన రాహదారులపై వాహనాల రద్దీ పెరిగింది. ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు ప్రయాణికులతో కిక్కిరిసి పోయాయి. మసంక్రాతి పండుగ సందర్భంగా ప్రజలను వివిధ ప్రాంతాలకు తరలించేందుకు ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ అధికారులు డిపోల వారీగా అదనపు బస్సులను ఏర్పాటు చేశారు. జిల్లాలకు చెందిన బస్సులు హైదరాబాద్ నుంచి ఆంధ్రాప్రాంతానికి కూడా నడుపుతున్నారు. కాకినాడ, కడప, అనంతపురం, విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, రాజోలు ప్రాంతాలకు నడుపుతున్నారు. హైదరాబాద్‌తో పాటు ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో చదువుకునే విద్యార్థులకు ఈ బస్సుల్లో తమ స్వస్థలాలకు వచ్చేందుకు వీలుగా ఉండనున్నాయి. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తో పాటు వరంగల్, కరీంనగర్, నిజామాబాద్‌తో పాటు పల్లెలకు కూడా రద్దీని బట్టి అప్పటి కప్పుడు ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసారు. గత సంక్రాంతి పండగకు ఆర్టీసీకి గణనీయంగా ఆదాయం సమకూరింది.

# అంగన్‌వాడీ కార్మికుల సమ్మెకు బీఎస్పీ మద్దతు

**కర్నూలు, జనవరి 13 (శ్రీచక్ర) :**



అంగన్‌వాడీ కార్మికుల సమ్మెకు బహుజన సమాజ్ పార్టీ మద్దతు తెలుపుతుందని బహుజన్ సమాజ్ పార్టీ కర్నూలు అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి గాడి అరుణ్ కుమార్ తెలిపారు. రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. శనివారం జరిగిన ధర్నా కార్యక్రమానికి నియోజక వర్గ నాయకులు కార్యకర్తలు హాజరై పార్టీ తరపున వారికి సంపూర్ణ మద్దతు ఇచ్చినట్టు తెలిపారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. తక్షణమే వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుంటే బీఎస్పీ తరపున పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

# భోగిమంటల ప్రత్యేకతే వేరు

- భోగిభాగ్యాల కోసం ప్రత్యేక పూజలు

**విజయవాడ, జనవరి13(శ్రీచక్ర) :**

మన సంస్కృతిలో ప్రతి పండుగ సారాంశం ఇతరుల మేలు కోరడమే. పంటలు ఇళ్లకు చేరే కాలంలో వచ్చే సంక్రాంతి కూడా అలాంటిదే. రైతులు తమ పొలంలో పని చేసిన కూలీలకు, అవసరార్థులకు తోచినంత ధాన్యం ఆత్మీయంగా దానం చేస్తారు. ఈ సయయంలోనే ఊరూరా తిరిగే హరిదాసులు, గంగిరెద్దులవాళ్లు, బుడబుక్కలవాళ్లకూ ఎంతో కొంత సమర్పించుకుంటారు. సంక్రాంతి సంబరం నాలుగు రోజుల పాటు కొనసాగుతుంది. తొలిరోజు భోగి, రెండో రోజు మకర సంక్రాంతి, మూడో రోజు కనుమ, నాలుగో రోజు ముక్కనుమగా జరుపుకుంటారు. మొదటి రోజున భోగి. శ్రీ రంగనాథుడు గోదాదేవిని వివాహం చేసుకుని భోగభాగ్యాలు ప్రసాదించినందున 'భోగి' ఏర్పడిందనేది ప్రసిద్ధం. భోగి నాడు తెల్లవారుజామునే భోగిపిడకలతో మంటలు వేసి.. ఇంట్లోని పనికిరాని సామాన్లు ఆ మంటలో వేస్తారు. పాత పీడలు తొలగిపోయి నూతనత్వానికి స్వాగతం పలకడం ఇందులోని అంతరార్థం. అదేరోజు సాయంత్రం పిల్లలకు భోగిపండ్లు పోస్తారు. విష్ణుమూర్తికి ప్రీతికరమైన రేగుపళ్లను తలపై నుంచి పోయడం ద్వారా చిన్నారులకు శ్రీమన్నారాయణుడి అనుగ్రహం లభిస్తుందని విశ్వసిస్తారు. వ్యవసాయంతో ముడిపడిన నాలుగు రోజుల పండుగ సంక్రాంతి. పాడిపంటలకు, మనుషులకు ఉన్న అనుబంధాన్ని తెలియజేస్తుంది. సంక్రాంతి పండుగ రైతన్నకు సంబంధించినదిగా గుర్తించాలి. పంటలు చేతికొచ్చిన వేళ.. ప్రతి పల్లె మురిసిపోతుంది. ఇళ్ల ముందు రంగవల్లులు, ఇంటి లోపల పిండివంటలు, ఆకాశంలో గాలిపటాలు, బసవన్నల ఆటలు, హరిదాసుల పాటలు.. సంక్రాంతి సంరంభం అంతాఇంతా కాదు. సత్యనిష్ట మానవ ధర్మంగా ఉండాలి. మానవులు తమ ధర్మం ఆచరించాలని ఆర్షవాక్కు. ఎలాంటి వాయిదాలకూ ఆస్కారం ఇవ్వకుండా దైవ, ధర్మకార్యాలు ఆచరించాలి. రెండో రోజు సంక్రాంతి. ప్రతి లోగిలి ధాన్యరాసులతో తులతూగాలని కోరుకునే పండుగ ఇది. కొన్ని ప్రాంతాల్లో గౌరీదేవిని పూజించి పసుపు, కుంకుమలు ముత్తైదువులకు ఇచ్చే సంప్రదాయం ఉంది. ఈ రోజున ప్రతి లోగిలి ముగ్గులతో కళకళలాడుతుంది. తమ ఇంట్లో పాడిపంటలు సమృద్ధిగా కొలువుదీరాలని కోరుతూ పాలు పొంగిస్తుంటారు. ఇంటి లోపల ప్రధాన ద్వారానికి ఎదుట ఆవు పిడకలు పేర్చి.. వాటిపై మట్టి పాత్రలో పాలు తీసుకుని ఉంచుతారు. పాలు పొంగిన తర్వాత.. ఆ పాలతో పాయసం చేసుకుని భగవంతు నికి నివేదన చేస్తారు. మూడో రోజైన కనుమ కర్షకుల పండుగ. పశువుల కొట్టాలను శుభ్రం చేస్తారు. పశువుల ను అందంగా అలంకరించి పూజిస్తారు. పశువుల పాకలోనే పొంగలి వండి భగవంతుడికి నైవేద్యంగా సమర్పి స్తారు. అనంతరం ఆ పొంగలిని పొలాల్లో చల్లుతారు. ఇలా చేస్తే.. పంటలు బాగా పండుతాయని నమ్ము తారు. కనుమ మర్నాడు ముక్కనుమ జరుపుకుంటారు. ఈ రోజున కొత్తగా పెళ్లి అయిన మహిళలు 'సావిత్రి గౌరి వ్రతం ఆచరిస్తారు. అంటే బొమ్మల నోము పడతారు. ముక్కనుమ నాడు సావిత్రి గౌరి వ్రతం ఆచరించే మహిళలకు సౌభాగ్యం కలుగుతుందని విశ్వసిస్తారు.

# గోదాదేవికి కళ్యాణోత్సవాలు

- ఆండాళ్ పాశురాలే తిరుప్పావై ప్రవచనాలు
- ముగియనున్న ధనుర్మాసోత్సవాలు

**శ్రీరంగం, జనవరి13(శ్రీచక్ర) :**

ధనుర్మాస ఉత్సవాలు నేటితో ముగియనున్నాయి. ఆలయాల్లో నేడు గోదా కళ్యాణాలు విరివిగా జరుగుతాయి. శ్రీరంగంలో గోదా కళ్యాణానికి ఉన్నప్రత్యేకతే వేరు ఇక్కడ శనివారం గోదా కళ్యాణానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. శ్రీ వెల్లిపుత్తూరు పట్టణంలో విష్ణుచిత్తుడనే మహాభక్తుడి కుమార్తె శ్రీఆండాళ్. తల్లిదండ్రులు పెట్టిన నామం గోదా. ఆమె అయోనిజ. శ్రీకృష్ణుడంటే అపరమితమైన భక్తి. ఎంతలా అంటే భగవానుడి కోసం గుచ్చిన మాలికలు- ఆయనకు తగినట్లు ఉన్నాయా? లేదా? అనే సందేహంతో ముందు తాను ధరించి చూసేది. ఒక రోజు విష్ణుచిత్తుడు ఆమెను భగవత్‌మాలలు ధరించి ఉన్నప్పుడు చూశాడు. తీవ్ర ఆగ్రహంతో ఆమెను దండించాడు. పెరుమాళ్లకు ఆ హారాలను పంపలేదు. ఆ రోజు రాత్రి స్వామి స్వయంగా విష్ణుచిత్తుడి కలలోకి వచ్చి, శ్రీఆండాళ్ ధరించిన మాలికలను పంపమని ఆజ్ఞాపించాడు. సాక్షాత్తు నారాయణుడినే రక్షించటానికి ప్రయత్నించిన తల్లి కాబట్టి ఆమె శ్రీఆండాళ్ అయింది. భగవంతుడిని పొందటానికి రేపల్లెలో గోపికలు చేసిన శ్రీ కాత్యాయనీ వ్రతాన్ని అనుసరిస్తూ 30 రోజులు శ్రీఆండాళ్ ఒక వ్రతాన్ని ఆచరించింది. రోజుకొక పాటను ఆశువుగా స్వామి ముందు గానం చేసింది. తన ఊరే గోకులముగా, తోటివారంతా గోపీజనముగా, స్వామి మందిరం నందనందుని భవంతిగా, తానే గోపెమ్మగా గోదా చేసిన నాదస్తుతిలోంచి వచ్చినవే పాశురాలు. ఇలా ధనుర్మాసంలో ప్రతి వైష్ణవాలయంలో పాశురాలను రోజు పఠిస్తూ పూజించి చిరకు గోదా కళ్యాణంతో ముగిస్తారు. కొన్నిచోట్ల భోగిరోజు, మరికొన్నిచోట్ల మకర సంక్రాంతి రోజు గోదా కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. దీంతో ధనుర్మాసోత్సవాలు ముగుస్తాయి. గోపికా బాలికలను లేపుతూ గోదాదేవి కృష్ణుడి అంతఃస్వరూపాన్ని వివరిస్తోంది. నువ్వు తప్ప మిగిలినవారందరూ స్వామి సేవకై సిద్ధపడు తున్నారు.. అని తొందరపెడుతుంది. రోజుకో పాశురంలో గోపిక అనేక విషయాలను వివరిస్తూ వస్తుంటుంది. ఆమె ఒక అలౌకికమైన స్థితిలో ఉంటుంది. కృష్ణుడి కూడా స్పందించదు. పరమయోగులకు మాత్రమే సాధ్యమయిన అలాంటి అలౌకిక స్థితిని పొందిన ఆ గోపికను నిద్ర లేవమని గోదాదేవి ప్రార్థిస్తుంది. జీవిత రహస్యాలను వివరిస్తూ- లోక విలక్షణమైన సాత్విక నిద్ర నుంచి గోపికను లేవమని గోదా దేవి ప్రార్థిస్తుంది. గోదా తొలి పాశు రంలో గొల్లపడుచులకు వ్రతం గురించి వివరిస్తుంది. మార్గశిర మాసంలో యశోదమ్మ ముద్దుల తనయుడి ప్రేమను పొందటానికి అనువైన కాలమని విశదీకరిస్తుంది. రెండో పాశురంలో శ్రీకృష్ణుడి పరివారమెవరో పేర్కొంటోంది. నల్లనయ్యను పొందాలనుకున్నవారంతా ఈ వ్రతానుష్ఠానానికి యోగ్యులే.గొల్లతనం, స్త్రీత్వం, యవ్వనం, సంపదలనే భావనలేమిటో రెండో పాశురంలో శ్రీఆండాళ్ చెబుతుంది. గొల్లతనమంటే నారాయణుడు మనకిచ్చిన లక్షణాలు. ఆయన ఆదేశాలకు అనుగుణంగా ప్రవర్తించటం శ్రీకృష్ణుడి సేవకు అంకితం కావటం యవ్వనం. శ్రీకృష్ణాగ్రహం తప్ప వేరేమి కోరకపోవటం సంపద. ఇవి ఉన్నవారంతా శ్రీకృష్ణపరివారమే. ఇక మూడో పాశురంలో వ్రతం చేయటం వల్ల కలిగే లాభాలను వివరిస్తుంది. ఈ వ్రతం వల్ల దేహాత్మాభిమానం, స్వాతంత్య భావన, పరదాస్యం, స్వరక్షణ స్వాన్వయము, బంధులోలత, విషయవిలాసాలనే ఆరు దోషాలు తొలగిపోతాయి. జ్ఞానమనే పంట పండుతుంది. నాలుగో పాశురంలో నారాయణు డికి ప్రణమిల్లే వరుణదేవుడిని వానలు కురిపించమని అభ్యర్థిస్తుంది. ఐదవ పాశు రంలో అర్చామూర్తిని ఎలా పిలవాలో, ఎంతవాడై ఆలయాలల్లోకి వస్తాడో, ఏ పేర్లతో కీర్తిస్తే మన సకల పాపరాశిని పటాపంచలు చేస్తాడో, సమస్త పుణ్య ఫలాలు ప్రసాదిస్తాడో బహిర్గతం చేస్తుంది. ఆరవ పాశురంలో పదిమంది గోపికలకు బాహ్య పరిస్థితులు తెలియజేస్తూ కృష్ణానుభవానికి మేల్కొలుపుతుంది. ఏడవ పాశురంలో ఉదయం అవుతోందని తెలియజేసే పరిస్థితులను వివరిస్తూ.. తొలి గోపికను మేల్కొలుపుతుంది. ఇలా 18 పాశురాలలో కృష్ణతత్వాన్ని బోధిస్తుంది. ఇక్కడే గోదా దేవి శ్రీకృష్ణుడిలో అంతర్లీనమై పోతుంది. సన్మార్గంలో ప్రయాణించే మానవుడు మూడు అంశాలను విధిగా పాటించాలి. వీటిలో మొదటిది శ్రవణం. రెండోది మననం. మూడోది ఆచరణ. ఈ మూడింటినీ ఈ 30 పాశురాల్లో వివరించింది గోదాదేవి. పాశురాలలోని పరమార్థాన్ని విడమరుస్తూ భక్తుడికి,భగవంతుడికి ఉన్న బంధాన్ని అనుబంధాన్ని గోదాదేవీ చెలికత్తల ద్వారా వివరిస్తుంది.

# బావిలోకి దూసుకెళ్లిన కారు.. ఒకరు మృతి

**పెద్దపల్లి, జనవరి13(శ్రీచక్ర) :**

ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలోకి కారు దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందారు. ముగ్గురు క్షేమంగా బయట పడ్డారు. పెద్దపల్లి జిల్లా కేంద్రం శివారులో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అర్ధరాత్రి రెండు గంటల సమయంలో నిమ్మనపల్లి నుంచి పెద్ద కల్వలకు వెళ్తున్న నెక్సా కారు అదుపుతప్పి వ్యవసాయ బావిలోకి దూసుకెళ్ళింది. ప్రమాదంలో రంగంపల్లికి చెందిన వినీత్ రెడ్డి అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో ఉన్న గాదె అఖిల్, అనురోహిత్ రెడ్డి, సాయిలు బావిలో నుంచి పైపు ద్వారా బయటికి వచ్చారు. సమాచారం అందుకున్న పెద్దపల్లి ఎస్‌ఐ మల్లేష్ ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# వాడవాడలా అంబరాన్ని అంటిన సంబరాలు

- నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే మేకపాటి జన్మదిన వేడుకలు
- చీరలు పంపిణీ, రక్తదానం, అన్నదాన కార్యక్రమాలు
- భారీ కేక్ లు కట్ చేసి సంబరాలు నిర్వహించిన నాయకులు

**సంగం, జనవరి 13 (శ్రీచక్ర) :**



ఆత్మకూరు నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యక ర్తలు, అభిమా నులు, ప్రజాప్రతి నిధులు ఒక్క రోజు ముందుగానే పండుగ సంబరాలను ప్రారం భించారు. అందరి ఆత్మయ నాయ కుడు, నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి జన్మదిన వేడుకలను పండుగ సంబరాలతో సమానంగా అంబరాన్ని అంటించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలల్లో జన్మదినోత్సవం సందర్భంగా వైఎస్సార్సీపీ నాయకులు పలు సేవా కార్యక్రమాల నిర్వహణతో పాటు భారీ కేక్ కట్ లు అందరికి పంచిపెట్టి తమ ఆనందాన్ని అందరితో పంచుకున్నారు. చేజర్ల మండలం మామూడూరు గ్రామంలో, మండల కేంద్రమైన సంగంలలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాల్లో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పలువురు ప్రజాప్రతినిధులు రక్తదానం చేసి తమ ప్రియతమ నాయకుడిపై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని అభయాంజ నేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పేరున ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యువజన విభాగం ఆధ్వర్యంలో పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యే మేకపాటికి జన్మదిన శుభాకాంక్షలు అంటూ నినాదాలు చేస్తూ వచ్చారు. మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో కౌన్సిలర్ల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలు దర్గాలలో ఎమ్మెల్యే మేకపాటి పేరిట ప్రార్థనలు నిర్వహించారు. ఆత్మకూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద భారీ కేక్ ను నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి వచ్చిన నాయకులు కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం ఎస్టీ కాలనీవాసులకు చీరలు పంపిణీ చేసి అనంతరం అన్నదానం నిర్వహించారు. స్థానిక జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. మండల కేంద్రమైన సంగంలో ప్రజాప్రతినిధులు, నాయకుల ఆధ్వర్యంలో స్థానిక వెలుగు కార్యాలయంలో ఎమ్మెల్యే మేకపాటి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి అందరితో కలసి సంబరాలు నిర్వహించుకున్నారు. ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సాయంత్రం స్థానిక బీయస్ఆర్ సెంటర్ లో ఎమ్మెల్యే మేకపాటి జన్మదినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. చేజర్ల మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే మేకపాటి జన్మదిన వేడుకలను నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి సంబరాలను నిర్వహించారు. అభివృద్ధి, సంక్షేమాలకు మారుపేరుగా నిలుస్తున్న ఎమ్మెల్యే మేకపాటికి జన్మదిన శుభాకాంక్షలు అంటూ నినాదాలు చేశారు. మండల కేంద్రమైన మర్రిపాడులోని జెసీయస్ కార్యాలయంలో ఎమ్మెల్యే మేకపాటి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. 100 అడుగుల ఎత్తులో ఎయిర్ బెలూన్ ఎగురవేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో జన్మదిన వేడుకలను నిర్వహించారు. అనంతసగరం మండల కేంద్రంలో ఎమ్మెల్యే మేకపాటి జన్మదినం సందర్భంగా మండల నాయకుల ఆధ్వర్యంలో కేక్ లు కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటిల్లో పాల్గొన్న క్రీడాకారులు, మండల నాయకులతో కలసి ఆనందాన్ని పంచుకున్నారు. ఏఎస్ పేట మండలంలోని పలు సచివాలయాల్లో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా సచివాలయ కన్వీనర్లు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి జన్మదినం సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో, నెల్లూరులోని మేకపాటి కార్యాలయం వద్ద నాయకులు 100 అడుగుల ఎత్తులో ఎయిర్ బెలూన్ ఏర్పాటు చేసి ఆకాశమంత అభిమానాన్ని చాటుకున్నారు.



# సమాజం కోసం జీవించే వృత్తి జర్నలిజం

- ఆరోగ్యాన్ని కుటుంబాలను సైతం లెక్కచేయని జర్నలిస్టులు
- సీనియర్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర శర్మ
- జర్నలిస్టులకు నిత్యావసరాలు అందజేత



**కర్నూలు డిసెంబర్ 13 (శ్రీచక్ర) :**

ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా, కుటుంబాలను సైతం వదిలీ సమాజం కోసం పనిచేసే జర్నలిస్టులు అందరికీ ఆదర్శప్రాయమని సీనియర్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. శనివారం కర్నూలు నగరంలోని జిల్లా పౌరసం సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయం ఆవరణలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సీనియర్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ జర్నలిస్టులకు నిత్యావసర వస్తువుల కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సమస్యల పరిష్కారానికి జర్నలిస్టులు నిరంతరం పాటుపడుతున్నారని కొనియాడారు. విధి నిర్వహణలో సమయపాలన లేకుండా ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా కొన్ని సందర్భాలలో కుటుంబాలకు దూరంగా నిబద్ధతతో వృత్తి ధర్మాన్ని జర్నలిస్టులు నిర్వహిస్తున్నారని చెప్పారు .ఈ సంక్రాంతి వేడుకలను జర్నలిస్టులు తమ కుటుంబాలతో సంతోషంగా కలిపి జరుపుకోవాలని ఆకాంక్షించారు. విధి నిర్వహణలో భాగంగా జర్నలిస్టులు చాలావరకు కుటుంబాలకు దూరంగా ఉంటారని ఆ బాధ జర్నలిస్టుల కుటుంబాలలో వ్యక్తం అవుతుందని చెప్పారు .సంక్రాంతి పర్వదినం సందర్భంగా విధి నిర్వహణ చేస్తూనే జర్నలిస్టులు కుటుంబం కోసం సమయం కేటాయించి సంతోషకరంగా ఉండాలని చెప్పారు. ప్రస్తుతమున్న ఈ డిజిటల్ యుగంలో సెల్ఫోన్లకు ప్రాధాన్యత పెరిగి మానవ సంబంధాలు దూరమవుతున్నాయని చెప్పారు. ఒకే చోట పదిమంది ఉన్నప్పటికీ ఎవరికి వారు సెల్ఫోన్లో చూడటంతోనే సరిపోతుందని ఒకరితో ఒకరు మాట్లాడుకునే సంస్కృతి దూరం అవుతున్న బాధను వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో మానవ సంబంధాలను తిరిగి పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఒకరితో ఒకరు మాట్లాడుకున్నప్పుడే పరస్పరం ఒకరి సమస్యలను ఒకరు పరిష్కరించుకునే అవకాశం ఉంటుందన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. పెరిగిన ఆధునిక టెక్నాలజీని అవసరం ఉన్నంతవరకే వినియోగించాలని అనవసరమైన విషయాలకు దూరంగా ఉండాలని సూచించారు .జర్నలిస్టుల సేవలను గుర్తించుకొని సంక్రాంతి పర్వదిన సందర్భంగా తాను వారికి నిత్యవసర వస్తువుల కిట్లను అందించడం సంతోషకరంగా భావిస్తున్నారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు మనోహర్, శ్రీనివాసులు, రామస్వామి, చెన్నయ్య, మల్లికార్జునజ్ ఆంజనేయులు, రామకృష్ణ ,ర మేష్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలో చేరిన అరోరా నగర్ వాసులు



**కర్నూలు, జనవరి 13(శ్రీచక్ర) :**

నగరంలోని అరోరా నగర్‌కు చెందిన పలు కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. శనివారం మౌర్య ఇన్‌లో కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ సమక్షంలో వీరు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. టి.జి భరత్ వీరికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో కర్నూల్లో టి.జి భరత్ గెలుపు కోసం కష్టపడతామని వీరు చెప్పారు. అనంతరం టి.జి భరత్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గెలిస్తే ప్రజలందరికీ మేలు జరుగుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అంది, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీలో చేరిన వారందరూ క్షేత్ర స్థాయిలో పనిచేసి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ఆయన కోరారు. టిడిపి నేత బాలు ఆధ్వర్యంలో వీరయ్య, ఓబులేష్, రాము, హరి, ఆంజనేయులు, మల్లి, రక్షిత్, రోషి, పవన్, రాజు, ప్రదీప్‌లు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేత సూర్యనారాయణ, తదితరులు ఉన్నారు.

## అయోధ్య నుంచి వచ్చిన అంక్షింతలు ప్రజలకు పంపిణీ



**పెద్దకడబూరు, జనవరి 13 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరులోని శ్రీ సీతారామ లక్ష్మణ స్వామి దేవాలయానికి అయోధ్య నుంచి వచ్చిన అంక్షింతలను రామభక్తులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శనివారం గ్రామ పురవీదుల గుండా మేళతాలతో ఊరేగించారు. అనంతరం అంక్షింతలను శ్రీరామదేవాలయంలో ఉంచి ప్రజలందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రామలింగారెడ్డి, కృష్ణమూర్తిస్వామి, నరవ రమాకాంతరెడ్డి, నరవ విరుపాక్షిరెడ్డి, పూజారులు, అధిక సంఖ్యలో రామభక్తులు పాల్గొన్నారు.

## 15వ తేదీన పోలీసు స్పందన కార్యక్రమం తాత్కాలిక రద్దు

- జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్



**కర్నూలు, జనవరి 13(శ్రీచక్ర) :**

సోమవారం సంక్రాంతి పండుగ సంధర్భంగా కర్నూలు కొత్తపేటలోని కర్నూల్ రెండవ పట్టణ పోలీసుస్టేషన్ ప్రక్కన ఉన్న జిల్లా ఎస్పీ స్పందన కార్యాలయంలో జరిగే స్పందన కార్యక్రమము"ను తాత్కలికంగా రద్దు చేసినట్లు జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున అర్జీదారులు సుదూర ప్రాం తాల నుండి వ్యయ, ప్రయాసలతో జిల్లా ఎస్పీ స్పందన కార్యక్రమముకు రావొద్దని తెలిపారు. జిల్లా ప్రజలు ఫిర్యాదుదారులు ఈ విషయాన్ని గమనించ గలరని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. వచ్చే సోమవారం " పోలీసు స్పందన కార్యక్రమం" యధావిధిగా కోనసాగుతుందని జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ తెలియ జేశారు.

## ప్రత్యేక హెూదాయే మా ధ్యేయం

- జై భారత్ పార్టీ రాయలసీమ ఇంచార్జ్ బి.వేణుగోపాల్ రెడ్డి



**కడప సిటీ, శనివారం13 (శ్రీచక్ర) :**

కడప టౌన్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జైభారత్ పార్టీ రాయలసీమ ఇన్ చార్జ్ బి.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మా పార్టీ వ్యవస్థాపకులు అయిన వి. వి.లక్ష్మీనారాయణ ప్రత్యేక హెూదానే ధ్యేయంగా పార్టీని నడపటానికి. దేశం మీద ఎదుర్కొంటున్నటువంటి అనేకమైన సమస్యల మీద పోరాడటానికి, ప్రభుత్వంలో జరుగుతున్నటువంటి అన్యాయాన్ని, అవకతవకలను అరికట్టడానికి కంకణం కట్టుకున్నారు. పార్టీ యొక్క విధి, విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి పార్టీ నాయకులను, ఏరియా ఇన్చార్జిలను ఎవరికి ఇచ్చినటువంటి ఏరియాలో వారు పార్టీ యొక్క విధి విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. ఈరోజు ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వేరు వేరు మీడియా మిత్రులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇస్తూ మీరు ప్రత్యేకంగా పార్టీ పెట్టడానికి కారణం ఏంటి అని అడిగిన ప్రశ్నకు ఆ పార్టీలు యొక్క విధి విధానాలు మాకు నచ్చలేదు కాబట్టి. మా విధి విధానాలను, మా ఎజెండాను ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశమే ఈ ప్రెస్ మీట్ లు అని అన్నారు. మీ పార్టీ ఇప్పుడు వరకు ప్రజల్లో అవగాహన సదస్సులు ఏమైనా ఏర్పాటు చేశారా అని అడిగిన ప్రశ్నకు జెడి ఫౌండేషన్ ద్వారా అనేకమైన కార్యక్రమాలు చేసామన్నారు. మీ పార్టీలో ఏ రకమైన చరిత్ర కలిగిన వారి టిక్కెట్లు ఇస్తారు అని అడగగా కులమత బేధాలు లేకుండా, సేవా దృక్పథం తోటి, కష్టపడి పనిచేసే వారికి ఎవరికైనా టికెట్లు ఇస్తాము అన్నారు. మీ పార్టీ కూడా గెలిచిన తర్వాత ఈ పాలకుల మాదిరిగా మారితే పరిస్థితి ఏంటి అని అడగగా, ప్రజలను మేము ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడమని కోరుచున్నాముఅన్నారు.

## సంక్రాంతి కర్నూలు ప్రజల జీవితాల్లో సంతోషాలను తెస్తుంది

- కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపకులు ఎం. శ్రీహర్ష







**కర్నూలు స్పోర్ట్స్, జనవరి 14 (శ్రీచక్ర) :**

సంక్రాంతి పండుగ కర్నూలు ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలను తెస్తుందని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపకులు ఎం. శ్రీహర్ష అన్నారు. కర్నూలు నగరంలోని తెలుగు గేరిలో కెపిఎస్ సంక్రాంతి ముగ్గుల పోటీలు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కర్నూలు ప్రగతి సమితి రైస్ అనే నినాదంతో కర్నూలు అభివృద్ధి కోసం గత రెండు సంవత్సరాలుగా కృషి చేస్తుందన్నారు. అలాగే మన కర్నూలు యువతకు ఉపాధి అవకాశాలు కలగాలని, నీటి ప్రాజెక్టులు పూర్తి చేసి పాడిపంటలతో మన కురువు నేలను సస్యాశ్యామలం చేసుకునేందుకు కర్నూలు ప్రజలందరి సహకారం ఎంతో అవసరం అన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి ఇంటికి వెళ్లి క్షేత్ర స్థాయి ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు పర్యటిస్తామన్నారు. అనంతరం విజేతలకు బహుమతులను, చీరలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మంజుల, కెపిఎస్ ప్రతినిధులు హరినాథ్ గౌడ్, భార్గవ్, ప్రేమ్ పాల్గొన్నారు.

## నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం



**పెద్దకడబూరు, జనవరి 13 (శ్రీచక్ర) :**

నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి విమర్శించారు. శనివారం పెద్దకడబూరులోని సిపిఐ కార్యాలయం నందు ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు జాఫర్ పటేల్ అధ్యక్షతన ఏఐవైఎఫ్ నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం యువజన, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని ఆరోపించారు. తాము అధికారంలోకి వస్తే నల్లధనాన్ని బయటకు తెస్తానన్న నరేంద్ర మోడీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ఊసే ఎత్తకపోవడం విడ్డూరంగా ఉందన్నారు రాబోయే రోజుల్లో యువత తమ ఓటుతో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

**ఏఐవైఎఫ్ నూతన కమిటీ ఎన్నిక..**

ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులుగా మహ్మద్ హుస్సేన్, కార్యదర్శిగా దస్తగిరి, కోశాధికారిగా గంగాధర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్షావలి, రాజు, సలీం, దాదాబాయ్, శివరాజు, వీరేష్, సుందర్ రాజు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రాజుపాలెం నూతన ఎస్ఐగా భాద్యతలు చేపట్టిన తులసి నాగ ప్రసాద్

**ప్రొద్దుటూరు, జనవరి 13 (శ్రీచక్ర) :**

రాజుపాలెం మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నందు శనివారం నూతన ఎస్ ఐ గా తులసి నాగ ప్రసాద్ భాద్యతలను చేపట్టారు.గతంలో ఇక్కడ పనిచేస్తున్న ఎస్ ఐ రాజగోపాల్ కడప వీ ఆర్ కు బదిలీ కాగా కడప పట్టణంలోని చిన్నచౌక్ స్టేషన్ నందు పనిచేస్తున్న తులసి నాగ ప్రసాద్ బదిలీలో భాగంగా రాజుపాలెం పోలీస్ స్టేషన్ నందు బాధ్యతలు తీసుకున్నారు.బాధ్యతలు చేపట్టిన వెంటనే ఆయన మాట్లాడుతూ మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై గట్టి నిఘా వుంచి కటిన చర్యలు చేపడతామని,ఎవరైనా శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే అటువంటి వారిని ఊపెక్షించేది లేదని తెలిపారు.



# అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను గాలికొదిలేస్తారా?

ప్రొద్దుటూరు, జనవరి 13 (శ్రీచక్ర) :

అంగన్వాడి సమస్యలను గాలికి వదిలేస్తారా అంటూ అంగన్వాడి కార్యకర్తలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ప్రశ్నించారు. శనివారానికి 33 వ చేరుకున్న అంగన్వాడీల ఆందోళన సందర్భంగా తహసిల్దార్ కార్యాలయం నుంచి ర్యాలీగా శివాలయం సర్కిల్ వరకు సజ్జల రామకృష్ణారెడ్డి ఫోటోకు అంగన్వాడీలు చెప్పులతో సత్కారం చేశారు. అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ ఎస్మా చట్టం తీసుకువచ్చి తమ ఉద్యోగాలకు ముప్పు తెచ్చి అంగన్వాడీ పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తా ఉందని 33 రోజుల నుంచి శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే వారి సమస్యలు 26 వేలు వేతనాలు, ఐదు లక్షలు రిటైర్మెంట్ బెనిఫిట్స్, పేస్ యాప్ రద్దు వంటి చిన్న సమస్యలు పరిష్కరించాల్సింది పోయి వారిపై యస్మ చట్టాన్ని తీసుకువచ్చి ఈ విధంగా వారిని మానసిక వేదనకు గురి చేయడము ఎంతవరకు సమంజసమని అన్నారు. చర్చలకు అంగన్వాడీ యూనియన్ నాయకులను పిలవడం చర్చల్లో సానుకూలంగా లేకుండా బెదిరింపు ధోరణలో మాట్లాడడం జీతాలు పెంచము అని చెప్పడం జీతాలు పెంచనప్పుడు చర్చలకు ఎందుకు పిలుస్తున్నారు ప్రజలు చూసేదానికి తాము మోసగాళ్లం కాదని అనిపించుకునే దానికి వైసిపి నాయకులు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. చర్చలకు పిలుస్తున్నారని అది సరైనటువంటిది కాదని, వారు అడుగుతున్న న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోవడం ఎంతవరకు సమంజసమని అన్నారు. ఇప్పటికైనా ఎస్మా చట్టాన్ని రద్దుచేసి వారు అడుగుతున్న న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా అంగన్వాడీలకు మద్దతుగా ఆందోళన కొనసాగిస్తున్నారని అన్నారు.




అవసరమైతే ఏపీలో బందు నిర్వహించడానికి కూడా వెనుకాడరని అన్నారు. ఎస్మా చట్టాన్ని ఎవరిపై పెట్టాలో ఆలోచన లేకుండా మంత్రివర్గము ముఖ్యమంత్రి అనాలోచిత నిర్ణయాలు మంచిది కాదని కార్మికులతో పెట్టుకున్న ప్రభుత్వాలు ఎక్కడ మనుగడలో లేవని రేపు వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి ఘోరి కడతారని హెచ్చరించారు. అంగన్వాడీ యూనియన్ కార్యదర్శి సుబ్బలక్ష్మి పద్మ విజయ సువార్తమ్మ రాజి గురుదేవి శివమ్మ కృష్ణవేణి మరియు అర్బన్ సెంటర్ల అంగన్వాడీలు పాల్గొన్నారు. వీరికి మద్దతుగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్, సిఐటియు పట్టణ కార్యదర్శి విజయ్ కుమార్, మున్సిపల్ యూనియన్ కార్యదర్శి సాల్మన్, అంగన్వాడి వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వేతనాలు పెంచమంటే అంగన్‌వాడీలను బెదిరిస్తారా

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి మనోహర్ మండిపాటు
- 33వ రోజు కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె



కడప సిటీ, జనవరి 13 (శ్రీచక్ర) :

అంగన్‌వాడీ సమస్యలుకు పరిష్కారం కోసం చర్చలకు పిలిచి సజ్జల రామకృష్ణారెడ్డి బెదిరింపులకు దిగడం ఏమిటని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మనోహర్ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ముప్పై మూడు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు తమ న్యాయమైన హక్కుల సాధన కోసం శాంతియుతంగా పోరాటం చేస్తుంటే ప్రభుత్వం నాయకత్వాన్ని ఐదు సార్లు చర్చలకు పిలిచి వేతనాలు పెంచం, మీరు డ్యూటీలో జాయిన్ కావాలని, లేకపోతే ప్రత్యామ్నాయం చూసుకోవాల్సి వస్తుందని, సజ్జల రామకృష్ణారెడ్డి యొక్క బెదిరింపు ధోరణి సరికాదన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో చెప్పిన హామీలే అంగన్వాడీలు అమలు చేయమని అడుగుతున్నారు తప్ప వాళ్ళేమి గొంతెమ్మ కోరికలు కొర డం లేదని సజ్జల ఈ విషయాలు గుర్తు పెట్టుకోవాలని ఆయన సూచించారు. తక్షణమే జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీల వేతనాల పెంపు నిర్ణయాన్ని ప్రకటించాలనే డిమాండ్ చేశారు. క్రిస్మస్ నూతన సంవత్సరం సంక్రాంతి పండగలు సమయంలో కూడా అంగన్వాడీలు మొక్కవోని దీక్షతో పోరాడుతున్నారని సజ్జల బెదిరింపులకు అది రేది,బెదిరేది లేదని వేతనాల పెంపు జీవో ఇచ్చేవరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. అంగన్వాడీ పోరాటానికి యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి లక్ష్మీరాజా, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి డిఎం ఓబులేసుసంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి చంద్రారెడ్డి, పి వెంకటసుబ్బయ్య అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా,నగర ప్రధాన కార్యదర్శి లక్ష్మీదేవి, ఎంపీ అంజనీ దేవి, నాయకురాలు దీప సావిత్రి పాల్గొన్నారు.

## చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదానం



ప్రొద్దుటూరు, జనవరి 13 (శ్రీచక్ర) :

రాష్ట్ర బీసీ నాయకులు, ప్రొద్దుటూరు కృష్ణాలయ కమిటీ చైర్మన్, షూటింగ్ బాల్ కడప జిల్లా అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి ప్రజాధరణ పెరుగుతోంది. శనివారం స్థానిక మైదుకూరు రోడ్డులోని అన్వర్ థియేటర్ వద్ద బాదుషా, పులగ అన్నం, పల్లీల చట్నీ, పచ్చి పులుసు, దాదాపు 800 మంది ఈ కార్యక్రమంలో పాల్గొని భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను పరోపకారం కోసం ఆలోచించి ప్రతి శనివారం, ప్రతి పౌర్ణమి సందర్భంగా జనసంచారం వున్న చోట అన్నదానం నిర్వహిస్తూ వస్తున్నానన్నారు.ఈ అన్నదాన కార్యక్రమానికి రోజు రోజుకు ప్రజాదరణ రావడం ఆనందకరమన్నారు. వివిధ ప్రాంతాల నుంచి ఎన్నో పనుల కోసం ప్రొద్దుటూరు పట్టణానికి వచ్చే పేద ప్రజలు ఆకలి కష్టం తెలియకుండా, సమయానికి ఆహారం అందించడం తన పూర్వ జన్మ సుకృతమన్నారు. దేవుని దయతో ఈ కార్యక్రమాన్ని మరింత కాలం కొనసాగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్, నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బలపనూరు శ్రీనివాసులు, సీతంపల్లి రమణ, బంగి శివ, ఈశ్వర్ రెడ్డి, ఏసునాథ రెడ్డి, గంగాధర్ యాదవ్, సీమాంధ్ర బిసి సంక్షేమ సంఘం పట్టణాధ్యక్షులు రామయ్య గౌడ్, సోములవారిపల్లె చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ, జనసేన కూటమిలోకి బీజేపీ

- కాపు సంక్షేమసంఘం నేత హరిరామజోగయ్య

ఏలూరు, జనవరి13(శ్రీచక్ర) :

టీడీపీ, జనసేన కూటమిలోకి బీజేపీని కూడా చేర్చుకోవాలని సూచించానని.. అందుకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా సానుకూలంగా స్పందించారని మాజీ ఎంపీ, కాపు సంక్షేమ సేన అధ్యక్షుడు చేగొండి హరిరామ జోగయ్య తెలిపారు. శనివారం నాడు తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ... పవన్‌తో ఇటీవల మంగళగిరి జనసేన కార్యాలయంలో రెండు గంటలపాటు చర్చించానని తెలిపారు. 2019 ఎన్నికల్లో జనసేన తరపున పోటీ చేసి పది వేలకు పైగా ఓట్లు సాధించిన 60 సీట్లను మళ్లీ జనసేనకే కేటాయించాలని కోరారు. కనీసం 40 సీట్లు అయినా కేటాయించాలని నేడు జనసేన శ్రేణులు ఆశిస్తున్నాయని తెలిపారు. నాలుగు కోట్ల మంది ప్రజలకు అన్ని అవసరాలు తీర్చగలిగే ఉమ్మడి మేనిఫెస్టోను రూపొందించాలని సూచించానని అన్నారు. పవన్ పశ్చిమగోదావరి జిల్లాలోని నరసాపురం, భీమవరం , తాడేపల్లిగూడెం స్థానాల్లో ఏదో ఒక చోట నుంచి పోటీ చేయాలని కోరినట్లు తెలిపారు. పవన్‌ను ముఖ్యమంత్రిగా చూడాలని దృఢంగా ఆశిస్తున్న కార్యకర్తల కోసం కనీసం రెండేళ్లు పవన్‌కు ముఖ్యమంత్రి స్థానం కల్పించాలని పార్టీ శ్రేణులు ఆకాంక్షిస్తున్నాయని హరిరామ జోగయ్య పేర్కొన్నారు.

## ఆరోగ్యశ్రీ కార్డుల సేవలు అభివృద్ధి చేసిన ఘనత సీఎం జగన్‌దే



ప్రొద్దుటూరు, జనవరి 13 (శ్రీచక్ర) :

నూతన ఆరోగ్యశ్రీ కార్డులతో ప్రజలకు మరింత ప్రయోజనకరంగా వుంటుందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక వైయంఆర్ కాలనీలోని పట్టణ ఆరోగ్యకేంద్రంలో డా వై.యస్.ఆర్ ఆరోగ్యశ్రీ కార్డులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పాదయాత్ర చేసిన సమయంలో పేదల కష్టాలు చూసి చలించి పోయి వైద్యం అందక ఏ పేదవారు మరణించరాదనే సదుద్దేశంతో ఆరోగ్యశ్రీ ని ప్రవేశ పెడితే ఆ తర్వాత పాలకులు అలాగే కొనసాగించారే తప్పా మెరుగుపర్చిన దాఖలాలు లేవని వివరించారు. కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాత్రమే వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా 5 లక్షల విలువైన ఉచిత వైద్యం ప్రజలకు అందుతుండగా, ఈ సౌకర్యాన్ని 25 లక్షల వరకూ పెంచుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చర్యలు తతీసుకున్నారన్నారని తెలిపారు. ఆరోగ్యశ్రీ యాప్ ద్వారా మరిన్ని వివరాలు తెలుసుకోవచ్చని అన్నారు. అనంతరం ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శివప్రసాద్ రెడ్డి, హిమబిందు, మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, వార్డు కౌన్సిలర్ వరికూటి ఓబుళరెడ్డి, వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఫారెస్ట్ డెవలప్మెంట్ చైర్మన్ సానా ప్రతాప్ రెడ్డి హెల్త్ ఎడ్యూకేటర్ వెంకటేశ్వర్లు, సిఓ సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సిబ్బందికి సంక్రాంతి కానుకను అందించిన ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు, జనవరి 13 (శ్రీచక్ర) :



సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శనివారం మునిసిపల్ కార్మికులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో రాచమల్లు వారి సంక్రాంతి కానుక క్రింద కొత్త బట్టలు, నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు లేనిదే మన రోజు గడవదని, పట్టణాన్ని ప్రతి రోజు పరిశుభ్రంగా వుంచే వారు సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకునేలా తనవంతు సహాయం చేయడం ఆనందకపమన్నారు. తన మాట మన్నించి ఔట్ సోర్సింగ్ కార్మికులు నిరసన విరమించి విధులలో చేరినందుకు ముందుగా వారికి కృతజ్ఞతలు తెలియచేస్తూ, ప్రతిపక్ష విపక్షాల మాటలు విని అనవసరంగా ధర్నాలు, నిరసనలు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయవద్దని కోరారు. రానున్న రోజుల్లో తమ ప్రభుత్వం మునిసిపల్ కార్మికుల డిమాండ్లను నెరవేరుస్తుందని హామీ ఇచ్చారు. అనంతరం మునిసిపల్ కార్మికుల సేవలను కొనియాడారు. ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ, వైసీపీ ప్రభుత్వం హెల్త్ అలవెన్స్ జీతంతో పాటు జతచేసి ఇస్తోందని, అలాగే సంక్రాంతి పురస్కరించుకొని వేయి రూపాయల నగదు రూపంలో ఇస్తోందని అన్నారు. వివక్షలు విడనాడి తన మాట మన్నించిన 66 శానిటరీ ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. కోవిడ్ సమయంలో వారి సేవలను కొనియాడారు. ఇందుకు గానుంతన వొంతు సహాయంగా చిరుకానుక అందిస్తున్నట్లు తెలిపారు. త్వరలో ప్రభుత్వ పెద్దలలో చర్చించి జీతాలు పెంచుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ భీమునిపల్లి లక్షిదేవి నాగరాజు, వార్డు కౌన్సిలర్లు, మునిసిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 'ఉయ్యాలవాడ, బుడ్డా' విగ్రహాల ఏర్పాటుకు కృషి

- ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి



ప్రొద్దుటూరు, జనవరి 13 (శ్రీచక్ర) :

ప్రథమ స్వాతంత్ర్య యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, అపర దానకర్ణుడు బుడ్డా వెంగళరెడ్డి కాంస్య విగ్రహాలను కడప నగరంలో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి హామి ఇచ్చారు. శనివారం కడపకు వచ్చిన ఆయనను నగర ప్రముఖులు బైరెడ్డి రామకృష్ణారెడ్డి, దేవగుడి చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, వైవీయూ పాలక మండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డిలు కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. 1846లోనే బ్రిటీషు పాలకుల అరాచకాలకు ఎదురు తిరిగిన యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని ఈ సందర్భంగా వారు తెలిపారు. సుమారు తొమ్మిది వేల మంది సైన్యంతో బ్రిటీషు వారిని ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. 1847 ఫిబ్రవరి 22న కోవెలకుంట్లలో ఆయనను నాటి కడప కలెక్టర్ కాక్రేన్ ఉరిత తీశారని తెలిపారు. దీన్ని రాయలసీమ ప్రథమ రైతాంగ తిరుగుబాటుగా చరిత్రకారులు గుర్తిస్తున్నారని చెప్పారు. ఇక 1866లో సంభవించిన డొక్కల కరువులో రాయలసీమ నాటి బళ్లారి జిల్లాలో వేలాది మంది ఆకలి చావులకు గురయ్యారని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో వేల మంది అన్నార్థులను అక్కున చేర్చుకుని మూడు నెలలపాటు అన్నదానం చేసి ప్రాణాలు కాపాడారన్నారు. నాటి బ్రిటీషు ప్రభుత్వం విక్టోరియా మహారాణి పంపిన బంగారు పతకాన్ని ఆయనకు సమర్పించి గౌరవించారన్నారు. నాటి కడపజిల్లాలో అంతర్భాగంగా ఉండిన కోయిలకుంట్ల తాలూకా ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన నరసింహారెడ్డి, బుడ్డా వెంగళరెడ్డి విగ్రహాలు కడపలో ఏర్పాటు చేస్తే భావితరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సేవా సమితి ఆర్గనైజింగ్ కార్యదర్శి పద్మప్రియ చంద్రారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు నారుపల్లె జగన్మోహన్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి ఎల్ .విజయభాస్కర్ రెడ్డి, లోక్‌సత్తా నాయకుడు దేవర శ్రీకృష్ణ, ఏపీ దళితమిత్ర సంఘం నాయకులు కె.రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ఎత్తిపోతలపై విజిలెన్స్ విచారణ

హైదరాబాద్, జనవరి13(శ్రీచక్ర) :

తెలంగాణలో ప్రతిష్టాత్మక కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు తప్పిదాలపై విజిలెన్స్ విచారణ ప్రారంభమైందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ జలసౌధలో నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో మంత్రి ఉత్తమ్ శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. కొత్త ఆయకట్టుకు సాగునీరు ఇవ్వాలని అధికారులతో చర్చించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం అంటే జూన్ నాటికి కొత్తగా 50 వేల ఎకరాలకు నీరందించాలని అదేశించారు. ఏఏ డాది చివరి (డిసెంబర్)కి 4.5 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. గత ప్రభుత్వం ఇతర శాఖలతో పాటు నీటిపారుదల శాఖలోనూ భారీగా అప్పులు చేసిందన్నారు. ఖర్చులు చేసినా, అప్పులు తెచ్చినా అందుకు తగ్గట్లుగా రైతులకు ప్రయోజనం చేకూరలేదన్నారు. తమ ప్రభుత్వం అవసరం మేరకే ఖర్చులు చేస్తుందని, చేసిన ప్రతి రూపాయికి విలువ ఉండేలా పనులు చేస్తామన్నారు. కాళేశ్వరం తప్పిదాలపై తమ ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. కాళేశ్వరం నిర్మాణంలో లోపాలపై ఇదివరకే విజిలెన్స్ విచారణ ప్రారంభమైనట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు ఎప్పటివరకూ నిర్మాణం పూర్తవుతాయని అధికారులతో చర్చించారు. ఏయే ప్రాజెక్టు ద్వారా ఎంతమేర సాగు జరుగుతుంది, మరిన్ని ఎకరాలకు నీరు అందించే అవకాశాలపై చర్చ జరిగింది.

# కనిగిరి ప్రభుత్వ వైద్యశాల మరమ్మత్తులను పరిశీలించిన కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్





**కనిగిరి, జనవరి13(శ్రీచక్ర) :**

వైద్య రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. శనివారం కనిగిరి ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్య శాలలో జరుగుతున్న వైద్యశాల మరమ్మత్తులను పరిశీలించి ప్రత్యక్షంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ రోగులకు నాణ్యమైన వైద్యం ఉచితంగా అందించే ప్రభుత్వ వైద్యశాల స్లాబ్ మరియు వైద్యశాల మరమ్మత్తులకు గురికాగా కనిగిరి శాసన సభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ చొరవతో కనిగిరి ప్రభుత్వ వైద్యశాల మరమ్మతుల కోసం ప్రభుత్వం నుండి 32లక్షలు మంజూరు చేయడం జరిగింది. మరమ్మతుల నిర్మాణ పనులు నాణ్యత లోపం లేకుండా త్వరిత గతిని పూర్తి చేయాలని కాంట్రాక్ట్ వారికి చుచించారు. వైద్య శాలలోని వైద్యులు రోగులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా నాణ్యమైన వైద్య సేవల అందించాలని డాక్టరులకు సిబ్బందికి చైర్మెన్ అబ్దుల్ గఫర్ ఆదేశించారు. డయాలసిస్ సెంటర్ కనిగిరి పట్టణ పరిసర ప్రాంత కిడ్నీ బాధితులకు వరంగా మారిందనీ అన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో గత కొన్ని సంవత్సరాలు నుండి మత్తు డాక్టర్ లేని కారణంగా ఆపరేషన్స్ చేయలేక పోయారు ప్రస్తుతము వైద్యశాల నందు మత్తు డాక్టర్ ఉన్నందు వలన ఆపరేషన్స్ సక్రమంగా చేసి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్స్ కు చూచించారు. ప్రభుత్వ వైద్య శాలలో పనిసేస్తున్న పారిశుధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు వైద్య శాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ తో పాటు వైద్యశాల సుపరిడెంట్ అబ్దుల్ కలాం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బొట్టు శ్రీనివాసులు ఎస్ ఎన్ రసూల్ అరునోధర్ వైద్యశాల వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎటువంటి రసీదులు లేని నగదు స్వాధీనం



**ప్రొద్దుటూరు, జనవరి 13 (శ్రీచక్ర) :**

ఎటువంటి రసీదులు లేని నగదును వాహనాల తనిఖీల సమయంలో స్వాధీనం చేసుకున్నామని వన్ టౌన్ సిఐ శ్రీకాంత్ తెలిపారు. శనివారం ఆయన స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా యస్.పి సిద్దార్థ్ కౌశల్ ఉత్తర్వుల మేరకు రాబోవు ఎన్నికల సందర్భంగా శనివారం సాయంత్రం తాను 1 టౌన్ యస్.ఐలు పి. మంజునాథ్, పి. హైమావతి, సిబ్బంది తో కలిసి అమ్మవారిశాల వీధి, వాసు స్టూడియో జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేయుచుండగా ఒక వ్యక్తి తన చేతిలో బ్యాగు పట్టుకొని అనుమానాస్పదంగా వస్తుండగా, అతనిని ఆపి తనిఖీ చేయగా అతని వద్ద వున్న బ్యాగులో డబ్బు కట్టలు వుండగా, ఆ నగదును లెక్కించగా అవి 35,00,000 అని వివరించారు. ఆ వ్యక్తిని నగదు గురించిన వివరాలు, ఆధారాలు అడుగగా అతను అది తమ వ్యాపార డబ్బు అని చెప్పాడని, అయితే అందుకు సంబంధించి తన వద్ద ఎలాంటి బ్యాంక్ రసీదులు గానీ, బిల్లులు గానీ లేవని చెప్పినందున, అనుమానాస్పదముగా వున్న నగదును స్వాధీనం చేసుకొనడమైనదని తెలిపారు. వై.యస్.ఆర్ జిల్లా యస్.పి వారి ఉత్తర్వుల మేరకు ఈ నగదును తదుపరి చర్యల నిమిత్తము తిరుపతి ఇన్ కం ట్యాక్స్ అధికారులకు పంపనున్నట్లు వివరించారు. అనుమానాస్పద వ్యక్తిని గుర్తించి అతని వద్ద ఎలాంటి ఆధారాలు లేకుండా పెద్ద మొత్తం లో వున్న నగదును స్వాధీనం చేసుకొనడంలో ప్రతిభ చూపిన తనను, యస్.ఐలు, పి మంజునాథ్, పి. హైమావతి మరియు సిబ్బందిని ప్రొద్దుటూరు అడిషనల్ యస్.పి ప్రేర్ణా కుమార్ అభినందించారని తెలిపారు.

# సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన దారపనేని



**కనిగిరి, జనవరి13(శ్రీచక్ర) :**

కనిగిరి నియోజకవర్గం ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు వారి కుటుంబ సభ్యులకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భోగిమంటలతో ఇంటిల్లపాదికి భోగభాగ్యాలు, అష్టైశ్వర్యాలు సిద్ధించాలని, సంక్రాంతి పర్వదినాన సకుటుంబ పరివారంతో సంతోషంగా ఉండాలని, కనుమును కమనీయంగా జరుపుకోవాలని దారపనేని ఆకాంక్షించారు. ముత్యాల ముగ్గులతో, హరిదాసు కీర్తనలతో కనుల విందుగా, కమనీయంగా, ఈ సంక్రాంతి శ్రీ క్రోధి నామ సంవత్సర పుష్య బహుళ పాడ్యమి నక్షత్ర నిరయన మకర రాశిలో రవి సంక్రమణం,కృష్ణపక్షంలో సంక్రమణం జరగడంతో ప్రజలంతా ఆరోగ్యంగా, ఆహ్లాదంగా, క్షేమంగా ఉంటారని దారపనేని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

# సంక్రాంతి సంబరాలకు సిద్ధమైన దెందులూరు



**దెందులూరు, జనవరి13(శ్రీచక్ర) :**

దెందులూరు గ్రామంలో శ్రీ రామదండు మరియు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలకు అన్ని ఏర్పాట్లు పూర్తచేశామని సుగ్గిశెట్టి నూకరాజు తెలిపారు. తమ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకునేందుకు సంక్రాంతి సంబరాలను నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ఇతర దేశాలు మరియు రాష్ట్రాల నుంచి బంధుమిత్రులు తరలివస్తున్నారని ఆయన అన్నారు.

# ఓతురు రసూల్ సాహెబ్‌ను వరించిన కార్పొరేషన్ చైర్మన్ పదవి



**కడప సిటీ, జనవరి 13 (శ్రీచక్ర) :**

దూదేకుల నూర్ భాషా కార్పొరేషన్ చైర్మన్ పదవి స్వీకరించి మొట్టమొదటిసారిగా కడప నగరానికి విచ్చేసినారు. ఈ సందర్భంగా ఆయనకు దూదేకుల నోరు భాష సంఘ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు, బీసీ సంఘ సభ్యులు, అంగరంగ వైభోగంగా మున్సిపల్ గ్రౌండ్ దగ్గర, ఐఎంఏ హాల్లో గజమాలతో, నృత్యాలు, దూదేకుల మరియు బీసీ సంఘం నాయకులతో సన్మానం స్వీకరించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఈ సన్మానం నాకు ఎంతో ఆనందాన్ని కలగజే సింది అని రసూల్ సాహెబ్ మీడియాకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. తన పరిధిలోని ఏ సమస్యనైనా తక్షణమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమమునకు సహకరించి, ముఖ్యులుగా పాల్గొన్నవారు ఓబులేష్ కడప నూర్ భాషా దూదేకుల భవన కమిటీ అధ్యక్షులు, చెరుకూరి నాగూర్ సాహెబ్, గౌతమి ఇంజనీరింగ్ కాలేజ్ కరెస్పాండెంట్, దూదేకుల సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారులు, పగడాల దస్తగిరి, దూదేకుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, బాబయ్య, జిల్లా గౌరవ అధ్యక్షులు, అజ్మతుల్లా, బీసీ సంఘ జిల్లా అధ్యక్షులు లింగమూర్తి, బీసీ జిల్లా మహిళా అధ్యక్షురాలు నారాయణమ్మ, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, మరియు ఇతర సంఘ సభ్యులు పాల్గొని సన్మాన సభను కనుల పండుగగా జయప్రదం చేయడం జరిగినది.

# కనిగిరి నియోజకవర్గ ప్రజలు సంతోషంగా భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు జరుపుకోవాలి

- **ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్**



**కనిగిరి, జనవరి13(శ్రీచక్ర) :**

భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను కనిగిరి నియోజకవర్గ ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని, ప్రతి ఇంటిలో ఆనందం వెల్లి విరియాలని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు ప్రజలందరూ జరుపుకునే పెద్ద పండుగ సంక్రాంతి అని, దేశ విదేశాల్లో ఎక్కడ ఉన్నా ఈ పండుగకు సొంత గ్రామాలకు వచ్చి కుటుంబ సభ్యులతో కలిసి పండుగ నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. గ్రామాల్లో తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా గత పది రోజుల నుంచి పండుగ వాతావరణం కనిపిస్తుందన్నారు. పండుగ వేళ ఉదయాన్నే హరిదాసుల కీర్తనలు, ఇళ్ళ ముంగిట గొబ్బెమ్మలు, రంగవల్లులు, గంగిరెద్దుల విన్యాసాలు అలరిస్తున్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో వైయస్సార్ పార్టీ ఘనవిజయం సాధించేలా వైసీపీ నాయకులు, కార్యకర్తల్లో సంక్రాంతి పండుగ నూతనోత్సాహం నింపాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# కులగణన తక్షణమే చేపట్టి మైనార్టీ బీసీలకు న్యాయం చేయాలి

- **మైనార్టీ బీసీ సంఘం అధ్యక్షులు యాట్ల డిమాండ్**



**రామచంద్రపురం, జనవరి13(శ్రీచక్ర) :**

ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు రాష్ట్రంలో కులగణన తక్షణమే చేపట్టి మైనార్టీ బీసీలకు న్యాయం చేయాలని నియోజకవర్గం మైనార్టీ బీసీ సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం ఆయన కులగణన విషయంలో జరుగుతున్న జాప్యంపై స్పందించారు. ఈసందర్భంగా యాట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్య, ఉద్యోగం, రాజకీయ, సంక్షేమ, రంగాల్లో ఏ కులానికి సంబంధించిన వాటా ఆ కులానికి దక్కాలంటే కచ్చితంగా కులగణన చేపట్టి తీరాల్సిన అవసరం ఏంతైనా ఉందన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం గత మూడు పర్యాలుగా వాయిదా వేస్తూ వచ్చిందన్నారు. భారత రాజ్యాంగంలో 246 ఆధుకరణ ప్రకారారం ప్రతీ 10 సంవత్సరాలకు ఒకసారి కులగణన నిర్వహించాల్సి ఉందన్నారు. తద్వారా కులగణన బట్టే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏ పధకానైనా రూపొందించి అమలు చేస్తారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల అభ్యున్నతి కోసం తక్షణం కులగణన చేపట్టాలని అన్నారు. కులగణన చేపడితే నియోజకవర్గం లో ఎన్ని బీసీ కులాలు ఉన్నాయనేది బహిర్గతం అవుతుందని అన్నారు. కాబట్టి ప్రభుత్వం తక్షణమే కులగణన చేపడితే ఆయాకులాలవారికి న్యాయం చేకూరుతుందని నాగేశ్వరరావు ఈసందర్భంగా కోరారు.

# కార్యోన్ముఖులై కార్యకర్తలు కదలిరండి

- **వైఎస్సార్ సీపీ శ్రేణులకు ఎంపీ బోస్ పిలుపు**

**రామచంద్రపురం, జనవరి13(శ్రీచక్ర) :**

పేదల అభ్యున్నతికి సంక్షేమ పథకాలను అమలుచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రతీ కార్యకర్త కార్యోన్ముఖులై కదలిరావాల్సిన సమయం ఆసన్నమైందని రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్ పిలుపు నిచ్చారు. పట్టనంలోని ప్రసన్నవిఘ్నేశ్వర ఫంక్షన్ హాల్ నందు రామచంద్రపురం అర్బన్, మండల వైఎస్ఆర్ సీపీ కార్యకర్తల సమావేశం శనివారం నియోజకవర్గ కో ఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాశ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యతిధిగా హాజరైన ఎంపీ బోస్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా గడచిన స్థానిక సంస్థల ఎన్నికల్లో 60శాతం పదవులను బీసీ ఎస్సీ మైనార్టీ వర్గాల వారికి ఇచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదన్నారు. దీనిని ప్రజలకు వివరించేందుకే ఈనెల 21న ద్రాక్షారామలో సామాజిక సాధికారత యాత్ర జరుగుతుందని దీనికి పెద్ద ఎత్తున ప్రజలు, కార్యకర్తలు హాజరై సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా నిలవాలని ఎంపీ బోస్ పిలుపు నిచ్చారు. పదే పదే సేవకున్ని అని చెప్పుకోవటం కన్నా ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రజా సేవచేయటమే నిజమైన నాయకుడి ద్యేయమని ఆ దిశగా ప్రజాప్రతినిధులందరూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను అందే విధంగా చూడాలన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పేదలకు సంక్షేమ పథకాలు పారదర్శకంగా సీఎం జగన్‌మోన్‌రెడ్డి 98శాతానికి పైగా అమలు చేశారని వాటిని ప్రజలకు వివరించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఎందుకు అవసరమనేది ప్రజలకు వివరించాలని కోరారు. ప్రతీ కార్యకర్త తమకు అప్పగించిన భాద్యతలను నిర్వర్తిస్తూ పార్టీ విజయానికి దోహదపడాలన్నారు. ఇండస్ట్రియల్ డవలప్‌మెంట్ కార్పొషన్ డైరెక్టర్ వాసంశెట్టి శ్యాం, జడ్పీటీసీ సభ్యుడు మేర్నిడి వెంకటేశ్వరరావు, జడ్పి కో ఆప్షన్ సభ్యుడు ప్రసన్నకుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ గాధంశెట్టి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.





# సమస్యలు పరిష్కరించకుండా సమ్మె విరమించేది





**వీరవాసరం, జనవరి13(శ్రీచక్ర) :**

సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం ఎన్ని ఎత్తులు వేసినా సమ్మె విరమించేది లేదని అంగన్వాడీలు తేల్చి చెప్పారు. అంగన్వాడీల సమ్మె శనివారం 33వ రోజుకు చేరిన నేపథ్యంలో చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించకుండా చర్చలు విఫలం చేసిన ప్రభుత్వం వైఖరి దుర్మార్గంగా ఉందని అంగన్వాడీలు ఆందోళన వ్యక్తం చేశారు. వీరవాసరంలో భోగి, సంక్రాంతి, కనుమ, ముక్కనుమా సమ్మె శిబిరంలోనే నిర్వహించాలని దీంతోనైనా ప్రభుత్వానికి సిగ్గు రావాలని వారు నినదించారు. అంగన్వాడీల సమ్మెకు తెలుగుదేశం సీనియర్ నాయకులు కోళ్ల సీతారాం, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల హరే రామ్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్ మద్దతుని తెలియజేస్తూ మాట్లాడారు. ప్రభుత్వ వైఖరిలో ఏమాత్రం మార్పు లేకపోవడం దారుణమని అన్నారు. ఎన్నికల అయిన తర్వాత వేతనాలు పెంచుతామన్న మాట తప్పించుకునే వ్యవహారమని అన్నారు. అధికారం ఇస్తే అన్నీ చేస్తామని నమ్మబలికిన ప్రభుత్వం అధికారంలో ఉన్న చేయలేని దౌర్భాగ్యస్థితిలో ఉందని అన్నారు. సంక్రాంతి పర్వదినాన మహిళలు నడిరోడ్డుపై నిలబడి ఆందోళన చేయటం ప్రభుత్వానికి సిగ్గుచేటున న్నారు. సిఐటియు జిల్లా నాయకులు ఎం ఆంజనేయులు మాట్లాడుతూ అంగన్వాడీల పోరాటంపై ప్రభుత్వం మొదటి నుంచి పొరపాటు అవగాహనతోనే ఉందని అన్నారు. ప్రభుత్వానికి వినతులు ఇచ్చి విసిగిపోయి రోడ్డు మీదకు వచ్చారన్న సంగతి గుర్తించకుండా వేరే రాజకీయ జోక్యం ఉందనే అపోహతో ప్రభుత్వం ఉండటం అన్యాయమని అన్నారు. అంగన్వాడీలకు సరిపోని వేతనం, పని ఒత్తిడి కారణంగానే ఆందోళన చేపట్టారని అన్నారు. ఈ విషయాన్ని గుర్తించడానికి ప్రభుత్వం సిగ్గుపడుతుందని అన్నారు. అంగన్వాడీల సమస్యలు సంక్రాంతి రోజున కూడా వారిని రోడ్డుమీద నిలబెట్ట బోతున్నాయని అన్నారు. ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, సత్యవతి, నిర్మల శాంతి నాగ పార్వతి, గంగాభవాని తదితరులు పాల్గొన్నారు.

## మావుళ్ళమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరి పైనా ఉంటాయి

- అమ్మవారి ఉత్సవాలను ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్





**భీమవరం, జనవరి13(శ్రీచక్ర) :**



భక్తుల ఇలవేల్పు శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరి పైన ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. అమ్మవారి 60 వ జాతర మహోత్సవాలను శనివారం ఆయన ప్రారంభించారు. ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపి, అమ్మవారి గ్రామోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నీరుల్లి కూరగాయల పండ్ల వర్తక సంఘం, ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో దేవదాయశాఖ సహకారంతో గత 60 సంవత్సరాలుగా ఈ ఉత్సవాలు అత్యంత వైభవోపేతంగా జరుగుతున్నాయన్నారు. ముఖ్యంగా ఈ ఉత్సవాలలో అమ్మవారిని దర్శించుకునేందుకు ఉభయ రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున భక్తులు రావడం జరుగుతుందని, అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కాగా భక్తుల కోసం ఆర్టీసీ శాఖ నుండి ప్రత్యేక బస్సులను కూడా ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. కమిటీలు, పాలకవర్గం, అధికారులు సమిష్టి కృషితో ఉత్సవాలను గతంలో కంటే ఎక్కువగా విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వై భద్రాజీ, పాలకవర్గ చైర్మన్ మానేపల్లి నాగన్న బాబు, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు,ఏ ఎస్ రాజు, ఉత్సవ కమిటీ నాయకులు రామాయణం గోవిందు, కొప్పుల సత్తిబాబు, తూటారపు ఏడుకొండలు, రామాయణ సత్యనారాయణ, నరహరిశెట్టి అబ్బులు, రామాయణం శ్రీను, ఆకుల సోమన్న, కొప్పుల రాంబాబు ధర్మ కర్తలు ముత్యాల వెంకట రామారావు, చెల్లంకి నాగ శేషగిరి, మావూరి సుందరరావు, రామాయణం సత్యనారాయణ, గోపిశెట్టి విజయలక్ష్మి, కోయ వెంకట లక్ష్మీ, నీలాపు విజయ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రామమందిరాన్ని ఈవెంట్‌గా మార్చేస్తున్నారు

**సూర్యాపేట, జనవరి13(శ్రీచక్ర) :**

తామంతా రామ భక్తులమేనని రామ మందిరం అంశాన్ని బీజేపీ , ఆర్ఎస్ఎస్ ఈవెంట్‌గా మారుస్తున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం నాడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడుతూ... బీజేపీ ఎంపీ బండి సంజయ్ పిచ్చిగా మాట్లాడుతున్నాడని.. ఆయన వ్యాఖ్యలు దురదృష్టకరమన్నారు. శంకరాచార్యులు, మఠాధిపతులు కొంతమంది రామమందిర ప్రతిష్ఠకు దూరంగా ఎందుకు ఉంటున్నారో బండి సంజయ్ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో సునాయాసంగా విజయం సాధిస్తామని చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ లాంటి వారు బరిలోకి దిగినా 13-14 స్థానాల్లో సునాయాసంగా గెలుస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో పాజిటివ్ అభిప్రాయం మరింతగా బలపడుతుందన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అభివృద్ధి యజ్ఞం గతం కంటే మెరుగ్గా కొనసాగుతుందని చెప్పారు. ఆరు గ్యారంటీల అమలుకు కట్టుబడి ఉన్నామన్నారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా ఉంటుందన్నారు. రాజకీయ పక్షపాతం లేకుండా సంక్షేమ ఫలాలు అందరికీ అందిస్తామన్నారు. ఉమ్మడి జిల్లాలో పెండింగ్ నీటిపారుదల ప్రాజెక్టులు పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## నాలుగేళ్ల తరవాత భీమవరానికి రఘురామ

**భీమవరం, జనవరి13(శ్రీచక్ర) :**

రాబోయే ఎన్నికల్లో తాను టీడీపీ - జనసేన పార్టీల తరపునే పోటీకి సిద్ధంగా ఉన్నానని వైసీపీ రెబల్ ఎంపీ కనుమూరి రఘురామకృష్ణంరాజు స్పష్టం చేశారు. నాలుగేళ్ల అనంతరం శనివారం నాడు భీమవరానికి రఘురామ వచ్చారు. ఢిల్లీ నుంచి రాజమండ్రి ఎయిర్‌పోర్టుకు వచ్చారు. ఆయనకు ఎయిర్‌పోర్టులో అభిమానులు భారీ స్వాగతం పలికారు. అక్కడి నుంచి భారీ కాన్వాయ్ మధ్య భీమవరానికి చేరుకున్నారు. రఘురామపై అడుగడుగునా అభిమానులు పూలవర్షం కురిపించారు. భారీ గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రఘురామ ఒకింత భావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం రఘురామ మాట్లాడుతూ.. 'భీమవరం రావడం చాలా ఆనందంగా ఉంది. నాలుగేళ్ల అనంతరం ఇక్కడికి వచ్చాను. టీడీపీ అధినేత చంద్రబాబు, నారా లోకేష్, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నాకు ఎంతగానో సహకరించారు. మా నాన్నమ్మ చనిపోయినప్పుడు కూడా నేను మా ఊరు రాలేదు.. ఈ విషయం నన్ను ఎంతగానో బాధించింది' అని ఎంపీ రఘురామ తెలిపారు. 'దేవతలు ఎంత శక్తివంతం అయినా దుష్టశక్తులను అంతం చేయాలంటే త్రిమూర్తులు అవసరం పడింది. నేను అవకాశవాదిని కాదు.

## దేశానికే ఆదర్శంగా డా బి ఆర్ అంబేద్కరు విగ్రహ ఆవిష్కరణ

- అంబేద్కరు స్మృతివనం, 125 అడుగుల విగ్రహ ప్రారంభోత్సవం
- కుల, మత, ప్రాంతీయ బేధాలు లేకుండా మానవతా వాదులంతా హాజరై విజయవంతం చేయాలి
- డా.బి ఆర్ అంబేద్కర్ చరిత్రను భావితరాలకు తెలియజేసే అద్భుతమైన కార్యక్రమం
- రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాదు



**భీమవరం, జనవరి13(శ్రీచక్ర) :**

శనివారం స్థానిక పురపాలక సంఘం కౌన్సిల్ సమావేశ మందిరంలో రాష్ట్ర యస్ సి కమీషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాదు పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా విజయవాడ స్వరాజ్యమైదానంలో డాక్టరు బాబాసాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఈనెల 19 వ తేదీన ఆవిష్కరించనున్నారని రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాదు అన్నారు. 200 ఎకరాల విస్తీర్ణంలో సుమారు రూ 400 కోట్లతో విజయవాడ స్వరాజ్య మైదానంలో నిర్మించిన 125 అడుగుల డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఈ నెల 19 తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. అంబేద్కర్ విగ్రహాన్ని ఈక్వాలిటీ ఆఫ్ లిబర్టీగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిందన్నారు. బడుగు, బలహీన వర్గాలవారు అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. విజయవాడకే సెంటరాఫ్ అట్రాక్షన్‌గా నిలిచే అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి ప్రతి ఒక్కరు కుల,మత, పార్టీలకు ఆతీతంగా స్వచ్ఛందంగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. అంబేద్కర్ భావజాలంతో పరిపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి అందరివాడైన అంబేద్కర్ స్మృతివనాన్ని అన్ని సదుపాయాలతో ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరిని ఆకర్షించేలా అంబేద్కర్ జీవిత చరిత్ర తెలిపే మ్యూజియం, మిని థియేటర్, కన్వెన్షన్ సెంటర్, స్కై లైటింగ్, ఫౌంటెన్లు, లైబ్రరీ వంటి వాటితో అన్ని హంగులతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారన్నారు. మూడు వేల మంది కూర్చునే మల్టీపర్పస్ కన్వెన్షన్ హాలు 2000 మంది కూర్చునే ఓపెన్ థియేటర్, పదివేల పుస్తకాలతో కూడిన లైబ్రరీ, అంబేద్కర్ చరిత్రను భావితరాలకు తెలియజేసే విధంగా ఒక అద్భుత మైన గొప్ప కళాఖండాన్ని తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం వలన విజయవాడ నగరం ప్రజాదరణ పొందిన గొప్ప పర్యాటక,పుణ్య కేంద్రంగా మారబోతుందన్నారు. ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం చారిత్రాత్మక ఘట్టంగా పేర్కొన్నారు. అటువంటి ఈ గొప్ప కార్యక్రమానికి ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, కార్మికులు, మహిళలు, ప్రతి ఒక్కరూ పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 19 వ తేదీ వరకు అన్ని జిల్లాల్లో పండగ వాతావరణంలో పలు కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, వీటిలో రాజ్యాంగాన్ని గౌరవించే ప్రతి ఒక్కరూ పాల్గొనాలని రాష్ట్ర యస్ సి కమీషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాదు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె. శ్రీనివాసులు రాజు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కె శోభారాణి, తహాశీల్దారు వై రవి కుమార్, జిల్లా విజిలెన్స్ మానిటరీ కమిటీ మెంబర్లు చవ్వాకుల భరత్, పొన్నమండ బాల కృష్ణ, నాయకులు కోనా జోసఫ్, తాళ్ళూరు మధు, కెప్టెన్ ఎ వీరయ్య, బిరుదుగడ్డ రమేష్, బందేల ప్రమీల, కె స్టాలిన్ రాజు, ఈది రవికుమార్, తదితర నాయకులు, నాయకామణులు, తదితరులు పాల్గొన్నారు.

## భీమవరంలో ముగిసిన క్రికెట్ పోటీలు

- భీమవరం గ్రీన్స్ జట్టుపై భీమవరం బ్లూస్ జట్టు విజయం



**భీమవరం, జనవరి13(శ్రీచక్ర) :**


భీమవరం రీ యూనియన్ క్రికెట్ మ్యాచ్లు డిఎన్ఆర్ కాలేజీ గ్రౌండ్స్ లో శనివారం జరిగిన ఫైనల్ మ్యాచ్ మ్యాచ్ నందు భీమవరం గ్రీన్స్ జట్టుపై భీమవరం బ్లుస్ జట్టు విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన భీమవరం గ్రీన్స్ జట్టు 25 ఓవర్లలో 147 పరుగులు చేయగా భీమవరం బ్లూస్ జట్టు 21 ఓవర్లలో రెండు వికెట్లు నష్టపోయి 148 పరుగులు చేసి విజయం సాధించింది. బహుమతుల ప్రధానోత్సవం సభలో జట్టు విజేతలకు బహుమతి ప్రధానోత్సవం డిఎన్ఆర్ కళాశాల సెక్రటరీ శ్రీ గాదిరాజు బాబు, బిజెపి నాయకులు పాక వెంకట సత్యనారాయణ, ద్రోణాచారయ్య అవార్డు గ్రహీత గంగోలి ప్రసాద్ మాజీ రంజీ క్రీడాకారులు మంగేష్ గ శివరామరాజు చేతుల మీదుగా విజేతలకు బహుమతి ప్రధానోత్సవం జరిగింది. ఈ సభలో పాల్గొన్న వక్తులు మాట్లాడుతూ క్రీడల పట్ల విద్యార్థిని విద్యార్థులు ఆసక్తి పెంచుకున్నట్లయితే ఆరోగ్యవంతంగా ఉంటారని దృడ సంకల్పంతో జీవితం కొనసాగిస్తారని జీవితంలో మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని చెప్పారు ఈ కార్యక్రమంలో గ్రంధి చల్లారావు మానేపల్లి సూర్య మాణిక్యం డిఎస్ రాజు శ్రీ గుణేశ్వర రావు వేణుగోపాల్ గారు సీనియర్ క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్ యందు రాణించిన క్రీడాకారులకుల్లో మ్యాన్ ఆఫ్ ది సిరీస్ గా గ్రంధి చల్లారావు బెస్ట్ బ్యాట్స్మెన్ గా కే సతీష్ బెస్ట్ బౌలర్గా భాష ఫ్రెండ్ బెస్ట్ ఫెయిలార్ ఎస్ కృష్ణ మోహన్ నాచురవి బెస్ట్ క్యాచ్ పట్టినందుకు జి శేఖర్ రాజు పెద్దలకి. మెమొంటోలు మరియు షీల్డ్ అందజేశారు

## ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

- రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

**భీమవరం, జనవరి13(శ్రీచక్ర) :**

మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే పండుగ సంక్రాంతి అని, ఇది పల్లెల పండుగ, రైతుల పండుగ, మన పాడిపంటల పండుగగా సంక్రాంతి నిలుస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. సాంస్కృతిక మూలాలకు విలువనిచ్చే పెద్ద పండుగ సంక్రాంతి అని, భోగి మంటలు, రంగ వల్లులు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, గాలి పటాల సందళ్ళు, రైతు లోగిళ్ళలో ధాన్యం రాసులు, పిండి వంటలు, బంధు మిత్రుల సందళ్ళతో కనువిందు చేసే మనందరి పండుగ సంక్రాంతి అన్నారు. సంక్రాంతి పండుగతో ప్రతి ఇంటిలో సిరులు వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.



# అంగన్వాడీల ఆధ్వర్యంలో భోగిమంటలు





**కోట, జనవరి 13 (శ్రీచక్ర) :**

కోట మండలంలోని స్థానిక కోట అంగన్వాడి ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్వాడి ఉద్యోగస్తులు సంక్రాంతి పండుగలను పురస్కరించుకొని ముందస్తుగా భోగి మంటలను వేయడం జరిగింది.ఈ సందర్భంగా అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు పద్మలీలమ్మ మాట్లాడుతూ గత రోజుల నుండి నిరసన వ్యక్తం చేస్తుంటే కనీసం రాష్ట్ర ప్రభుత్వానికి మానవత్వం లేకుండా నిమ్మకు నీరెత్తున్నట్లు కాలయాపన చేస్తున్నారని వాపోయారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కూలంకుషిగా పరిశీలించి సమస్యలకు పరిష్కారం చూపాలని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం అంగన్వాడి ఉద్యోగస్తులు భోగిమంటల్లో నిమగ్నం అవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కోట,వాకాడు, చిట్టమూరు మండలాల అంగన్వాడి ఉద్యోగస్తులు ఉన్నారు.

## ఆట మొదలైంది అని చెప్పకనే చెబుతున్న మైనింగ్ అధికారులు



**గూడూరు రూరల్, జనవరి 13 (శ్రీచక్ర) :**

అక్రమ మైనింగ్ పై కొరడా ఝుళిపిస్తున్న మైనింగ్ అధికారులు అక్రమ మైనింగ్ వ్యాపారులూ ఇంక మీ ఆటలు సాగవు అంటున్న మైనింగ్ అధికారులు ఇంకమీదట సైదాపురం గూడూరు మండలాల్లో అక్రమ మైనింగ్ చేయాలంటే భయం పుట్టేలా చేయబోతున్న మైనింగ్ అధికారులు ఇప్పటికైనా మైనింగ్ అధికారులు స్పందించినందుకు సైదాపురం, గూడూరు మండలాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు మైనింగ్ అధికారులు లాగే, రెవిన్యూ, పోలీస్ అధికారులు కూడా అక్రమ మైనింగ్ పై దాడులు చేస్తే, అక్రమ మైనింగ్ చేసే వ్యాపారులు బయపడుతారని చెబుతున్న ప్రజలు ఈరోజు తెల్లవారుజామున ఎటువంటి అనుమతులు లేకుండా ఎటువంటి పత్రములు కూడా లేకుండా తెల్ల రాయిని తరలిస్తున్న తమిళనాడుకు చెందిన మూడు లారీలను స్వాధీనం చేసుకున్న మైనింగ్ అధికారులు.

## పండుగ సెలవుల్లో క్రీడల పోటీలు అభినందనీయం

- డీఎస్పీ ఎం. నారాయణ రెడ్డి






**గూడూరు, జనవరి 13 (శ్రీచక్ర) :**

గూడూరు పండుగల సమయంలో క్రికెట్ పోటీల నిర్వహణ అభినందనీయమని బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యుల సేవలను డీఎస్పీ కొనియాడారు. శనివారం గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో బెస్ట్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఈ నెల 16, 17, 18 తేదీలలో సంక్రాంతి క్రికెట్ క్రీడా పోటీల జెర్సీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్ కుమార్ తన మిత్రులతో కలిసి సంక్రాంతి క్రీడా పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ పోటీలలో పోలీస్ శాఖ, రెవెన్యూ, మున్సిపల్, ఎలక్ట్రికల్, న్యాయ శాఖ, బెస్ట్ ఫ్రెండ్స్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జట్లు ఈ పోటీలలో పాల్గొంటున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆత్మకూరు సురేష్, రూరల్ ఎస్ఐ మనోజ్ కుమార్, ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్. జమాలులల్లా, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షులు శివ కుమార్, గోపి, కృపానిధి, నిరంజన్, వెంకి, ఆయా జట్ల కెప్టెన్లు పాల్గొన్నారు.

## హైదరాబాద్-విజయవాడ హైవేపై జనసేన ఫ్లెక్సీలు

**హైదరాబాద్, జనవరి13(శ్రీచక్ర) :**

తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి పండుగ హడావిడి మొదలైంది.. పట్నాన్ని వదిలి పల్లెటూరు బాట పట్టారు ప్రజలు.. ఏడాది ఓసారి వచ్చే పండుగను కుటుంబ సభ్యుల సమక్షంలో.. పుట్టిన ఊరిలో జరుపుకోవడానికి పల్లె బాట పడుతున్నారు.. దీంతో.. హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్లే రహదారిపై రద్దీ పెరిగింది.. మరోవైపు.. పండుగను పురస్కరించుకుని జనసేన పార్టీ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, కటౌట్లు ఆసక్తికరంగా మారియి.. హైదరాబాద్–విజయవాడ రహదారిపై పెద్ద ఎత్తున జనసేన ఫ్లెక్సీలు, కటౌట్లు పెట్టింది.. నందిగామ వద్ద జనసేన ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.. వాటిలో సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూనే.. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు చేస్తోంది జనసేన.. ఏపీలో రోడ్లు సరిగా లేవు జాగ్రత్త అంటూ వాహనదారులకు జనసేన సూచనలు చేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.. సొంతూరికొచ్చే సంతోషంలో జోరు పెంచొద్దు .. ఏపీ రోడ్లు బ్రేకులు వేస్తాయి.. జాగ్రత్తగా ఇంటికి చేరండంటూ సూచనలు చేస్తూనే.. ఆంధ్రప్రదేశ్‌లోని రోడ్ల పరిస్థితి వివరిస్తూ.. వైసీపీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తోంది జనసేన పార్టీ. ఇక, వచ్చే ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని టీడీపీ–జనసేన నిర్ణయానికి రావడం.. ఉమ్మడి కార్యాచరణతో ముందుకు సాగుతోన్న విషయం విదితమే కాగా.. జనసేన ఫ్లెక్సీలో టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫొటోలను కూడా పొందుపరిచారు.

## పేదలకు రాజనేని సంక్రాంతి కానుక







**గూడూరు, జనవరి 13 (శ్రీచక్ర) :**

చిల్లకూరు మండలంలోని చేడిమాల గ్రామంలో సంక్రాంతి సందర్భంగా ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేడిమాల మరియు చుట్టుపక్కల గ్రామాల పేదలకు ట్రస్ట్ వ్యవస్థాపక అధినేత రాజనేని శ్రీనివాసులు నాయుడు, శ్రీమతి శిరీష చేతుల మీదగా నూతన వస్త్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం పేద ప్రజలకు రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సంక్రాంతి కానుకను అందజేయడం సంతోషంగా ఉందని, పేదలకు సాయం అందించడంలో ఉండే సంతోషం మరి ఎక్కడ ఉండదని, పేదలకు విద్యా,వైద్యం అందించేందుకు రాజనేని చారిటబుల్ ట్రస్ట్ ఎప్పుడూ ముందుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు రాజనేని పిచ్చయ్య నాయుడు, కార్యదర్శి రామయ్య నాయుడు, వెంకటేశ్వర్ల నాయుడు, ట్రస్ట్ సభ్యులు బాబు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ మేరీగా మురళిని కలిసిన పల్లెమల్లు విజయ సారధి రెడ్డి

- 2024 ఎన్నికల్లో గూడూరు డివిజన్ లో మేరీగా మురళిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటాం

**కోట, జనవరి 13 (శ్రీచక్ర) :**



కోట మండలంలోని గూడలి పంచాయతీ ఉప సర్పంచ్ పల్లి మల్లు.విజయసారథి రెడ్డి,వైసీపీ ఎమ్మెల్సీ,వైసిపి గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపికైన మేరిగా మురళిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది.అనంతరం గూడలి ఉపసర్పంచ్ పల్లెమల్లు. విజయసారధి రెడ్డి మాట్లాడుతూ రానున్న 2024 ఎన్నికల్లో గూడూరు డివిజన్లో ఎమ్మెల్యేగా ఎంపికైన మేరిగా.మురళిని గెలిపించుకుంటామని అన్నారు.అందుకోసంగా వైసిపి పార్టీ గెలుపు కోసం నిరంతరం కృషి చేస్తామని తెలియజేశారు.

## లక్షల కోట్లు దోపిడీకి పాల్పడిన ఈ ముఖ్యమంత్రికి జన్మజన్మకు యావజ్జీవ శిక్ష తప్పదు

**గూడూరు, జనవరి 13 (శ్రీచక్ర) :**

గూడూరు పట్టణంలోని టీడీపీ పార్టీ ఆఫీసు నందు మీడియాతో మాట్లాడుతూపాశిం సునీల్ కుమార్, మాజీ శాసన సభ్యులు %డ% నియోజకవర్గం ఇంచార్జ్ మీడియాతో మాట్లాడుతూ కల్లబొల్లి మాటలతో అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముంచేశారు శ్రీకాకుళం నుంచి చిత్తూరు దాక మీ తీరును, పెత్తందరీ పోకడలను మీ ఎమ్మెల్యేలు, ఎంపీలే బహిరంగంగా ఎండగడుతున్నారు ఇటువంటి పరిస్థితుల్లో ప్రజల దృష్టిని మళ్లించేందుకే మీ జేబు సంస్థను అడ్డం పెట్టుకొని చంద్రబాబునాయుడు పై కక్ష సాధింపు చర్యలకు, నీలి మీడియాలో దుష్ప్రచారాలకు దిగుతున్నారు తీవ్ర నేరారోపణలకు సంబంధించి మీ పై 38 కేసులు నమోదైవున్నాయి.రూ.43 వేల కోట్ల దోపిడీపై సీబీఐ, ఈడీ చార్జిషీట్లు కూడా వేసింది. ఈ కేసులకు సంబంధించి 3,500 వాయిదాలు తీసుకున్నారు. ఇది దేశంలో రికార్డ్ 12 ఏళ్ల నుంచి 3,500 వాయిదాలు తీసుకున్నారు. జగన్ రెడ్డిపై మోపబడిన కేసుల్లో ఒక ఏడాదిలోనే సీబీఐ, ఈడీ చార్జ్ షీట్లు వేశాయి. 16 నెలలు జైల్లో ఉన్నారు, కుటుంబ ఆస్తులు మొత్తం జప్తు చేయబడ్డాయి.2004లో రూ.1.73 కోట్లు మాత్రమే ఆస్తి కలిగి వున్న జగన్ రెడ్డి 19 ఏళ్లలో రూ.4 లక్షల కోట్లకు ఎలా అమాంతం ఎగబాకారు. ఈ రేంజ్ లో పెరిగిన మరో ముఖ్యమంత్రి దేశంలో ఎవరూ లేరు. రాష్ట్రాన్ని నిలువు దోపిడీ చేసి 4 లక్షల కోట్లు కొల్లగొట్టారు ప్రభుత్వ నిలువు దోపిడీపై ప్రజల దృష్టిని మళ్లించేందుకే అధికార దుర్వినియోగంతో ఒత్తిడి చేసి సీఐడీతో చంద్రబాబు పై అక్రమ కేసులు పెట్టి 53 రోజులు జైలు నిర్బంధంలో పెట్టారు ఆయన అభివృద్ధి పై దేశ వ్యాప్తంగా చర్చ జరిగింది. ప్రపంచ వ్యాప్తంగా 70 దేశాలలో సంఘీభావ ప్రదర్శనలు జరిగాయి. అది మా నాయకుని గొప్పతనం అని అన్నారు.

## భోగి పండుగ ముందు రోజు శ్రీ తాళమ్మ అమ్మవారి గ్రామోత్సవం



**గూడూరురూరల్, జనవరి 13 (శ్రీచక్ర) :**

ఈ క్రమంలో భాగంగా పట్టణంలోని తాళమ్మ దేవాలయంలో శనివారం మధ్యాహ్నం జరిగిన పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వరప్రసాద్ రావు,స్వచ్ఛఆంధ్ర సంస్ద చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ,డీ.ఎస్పీ సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారు గ్రామోత్సవాన్ని ప్రారంభించారు.పూజా కార్యక్రమాల అనంతరం ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యే వరప్రసాద్ రావు,స్వచ్ఛఆంధ్ర సంస్ద చైర్ పర్సన్ దేవసేనమ్మను ఘనంగా సత్కరించారుఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు నాసిన నాగులు, గిరిబాబు, కోదండరామయ్య, సురేష్ రెడ్డి, ముని, అన్నం మురళి తదితరులు పాల్గొన్నారు.



# కనుమూరు హరిచంద్రారెడ్డి సేవలు స్ఫూర్తిదాయకం




- స్టేడియంలో మహిళలకు యోగా కేంద్రం ఏర్పాటుకు కృషి
- ఎమ్మెల్యే వరప్రసాద్ రావు
- సొంతపేరు కోసం కాదు సమాజం కోసం పనిచేయాలి : కనుమూరు
- పండుగలకు ముందే పండుగ వాతావరణం : డీఎస్పీ
- అట్టహాసంగా గూడూరులో ఎంసీఎల్ వెటరన్ క్రికెట్ పోటీలు

**గూడూరు, జనవరి 13 (శ్రీచక్ర) :**

గూడూరు : కనుమూరు హరిచంద్రారెడ్డి సేవలు స్ఫూర్తిదాయకమని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు అన్నారు. శనివారం గూడూరులోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో కనుమూరు హరిచంద్రారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అల్లూరు ఆదిశేషారెడ్డి స్మారక మాస్టర్ క్రికెట్ లీగ్ 2024 పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సుకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే, డీఎస్పీ విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడా, సేవా, అధ్యాత్మిక, సాంస్కృతిక రంగాలలో కనుమూరు హరిచంద్రారెడ్డి నిస్వార్థ సేవలు అందిస్తున్నారని కొనియాడారు. పదహారేళ్లుగా వెటరన్ పోటీలను గూడూరులో సొంత నిధులతో నిర్వహిస్తుండడం గొప్ప విషయమన్నారు. గూడూరు పట్టణం ముంపుకు గురికాకుండా ఎంపీగా ఉన్న సమయంలో కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి జాతీయ రహదారిపై హై లెవల్ వంతెన నిర్మాణానికి 150 కోట్లు మంజూరు చేయించామని గుర్తుచేశారు. మరుగుదొడ్ల ఆవశ్యకతను గుర్తించి పట్టణంలో అధునాతన టాయిలెట్లను నిర్మించామన్నారు. రెండో పట్టణం వైపు రైల్వే టికెట్ కౌంటర్ ఏర్పాటు చేశామన్నారు. స్టేడియంలో మహిళల కోసం యోగా కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. డీఎస్పీ ఎం. రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గూడూరు క్రీడలకు పుట్టినిల్లు అన్నారు. హరిచంద్రారెడ్డి ట్రస్ట్ ఏర్పాటు చేసి గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారని హర్షణీయన్నారు. పండుగకు ముందే స్టేడియంలో క్రీడాకారులతో పండుగ వాతావరణం కనిపిస్తోందన్నారు. కనుమూరు హరిచంద్రారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కనుమూరు హరిచంద్రారెడ్డి మాట్లాడుతూ ఇద్దరు స్నేహితుల ఆలోచనతో ప్రారంభైన మాస్టర్ లీగ్ పోటీలు గత పదహారేళ్లుగా ట్రస్ట్ తరపున



నిర్వహిస్తున్నామన్నారు. స్టేడియంలో క్రికెట్ ఈశాన్యం వైపున అంతర్జాతీయ ప్రమాణాల మేరకు 80 యార్డ్స్ ఉండేందుకు స్థలం కేటాయించేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే వరప్రసాద్ రావుకు గూడూరు పట్టణ క్రీడాకారులు, క్రీడాభిమానుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. సొంతపేరు కోసం కాకుండా సమాజ హితం కోసం పనిచేయాలని యువతకు పిలుపునిచ్చారు. 15ఏళ్లపాటు క్రమం తప్పకుండా ఈ పోటీల నిర్వహిస్తుండం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ పోటీలను ఆదరిస్తున్న పట్టణ ప్రజలకు, స్టేడియంను క్రీడలను అనుగుణంగా తయారు చేసిన క్రీడాకారులకు మాస్టర్ లీగ్ క్రీడాకారుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం క్రికెట్ పోటీలను అతిధుల చేతులమీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వేగూరు రాజేంద్రప్రసాద్, టీ. నాగేశ్వరరావు, ఆరుజట్ల కెప్టెన్లు, వెటరన్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె నిద్ర బాటలో టీడీపీ మాజీ శాసన సభ్యులు పాశం




**గూడూరు రూరల్, జనవరి 13 (శ్రీచక్ర) :**

బాబు షూరిటీ - భవిషత్ కి గ్యారెంటీ ప్రచార కార్యక్రమం పల్లె నిద్రలో భాగంగా చిల్లకూరు మండల పార్టీ అధ్యక్షులు ఉచ్చురు వెంకటేశ్వర రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు సన్నారెడ్డి వెంకటరమణరెడ్డి గార్ల ఆధ్వర్యంలో మండలంలోని కలవకొండ పంచాయతీ నందు స్థానిక నాయకులు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నెలటూరు చిరంజీవి మరియు మండల మహిళా అధ్యక్షురాలు సుప్రజ గార్లు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా బీసీ ఎస్సీ కాలనీల తిరిగి పాంప్లెట్ లను అందించి రచ్చబండ కార్యక్రమంలో పాల్గొని, పల్లె నిద్ర చేసిన-పాశిం సునీల్ కుమార్ గారు,మాజీ శాసన సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జ్ మాట్లాడుతూ ఇక్కడ ఏదైనా అభివృద్ధి జరిగింది అంటే అది టిడిపి ప్రభుత్వంలోనే గతంలో మా నాయకుని ద్వారా మేము అందించిన సిఎంర్ఎఫ్ పొందిన లబ్ది దారుడు వచ్చి నన్ను కలవడం చాలా సంతోషంగా ఉంది రేపు అధికారంలోకి రాగానే చంద్రబాబు నాయుడు చేయబోయే అభివృద్ధి సంక్షేమాలను వారికి వివరించారు. బీసీ కాలనీ, అరుంధతీయ వాడ నందున్న ప్రతీ ఇంటికి వెళ్ళి అందరినీ పలకరించి రాబోవు ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని అభ్యర్థించారు. అనంతరం అక్కడే పల్లె నిద్ర చేశారు. ఈ కార్యక్రమంలో మండలం నాయకులు యదనపర్తి భాస్కర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి,పచ్చవ వెంకటేశ్వర్లు నాయుడు, వెంకటకృష్ణయ్య శంకరయ్య,మునిశేఖర్ గౌడ్,మహిళా నాయకులు గుండాల లీలావతి, దాసరి శైలజ,జాకీర్, కీరవాణి,కుమార్,అనిల్, సుధీర్,చిన్నా, నరసింహులు,శీనయ్య, శేషయ్య మరియు స్థానిక నాయకులు బాబూరావు, శీనయ్య, కిరణ్, సుధాకర్, రమణయ్య, వంశీ,పండు,రవి,నరేష్, చెంగల్ రాయుడు, వెంకటరమణయ్య, వెంకటయ్య మరియు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వికెఆర్‌వై కాలనీలో అక్రమ కట్టడాలకు విద్యుత్ మీటర్లు



**వరదయ్యపాలెం, జనవరి 13 (శ్రీచక్ర) :**

అక్రమ కట్టడాల నిర్మాణనీకి కారణం, అధికారులు నాయకులే హెచ్చరిక బోర్డుల ఏర్పాటు వెంగవంతం చేసి అక్రమణ కు గురైన స్థలాలను అధికారులు స్వాధీనం చేసుకోవాలి.తహసీల్దార్ ప్రత్యేక దృష్టి పెట్టాలి.వరదయ్య పాలెం మండలం చిన్న పాండూరు పంచాయతీ వికె ఆర్ వై కాలని (చేరివి రోడ్డు)లో పట్టాలు లేని అక్రమణ కు గురై కబ్జా కోరుల చేతుల్లో నలుగుతున్న ప్రభుత్వ భూమి లో అక్రమ కట్టడాలకు పంచాయతీ అధికారులు (సెక్రటరీ) నుండి విద్యుత్ మీటర్ల కు ఎన్ ఓ సి ఎలా ఇస్తారంటు పలువురు ప్రశ్నిస్తున్నారు.ఆవు చేను మెస్తే దూడ గేనుము మేయున అన్న సామెత అధికారుల్లో ఉన్నట్టుంది అందుకే నేమో, కాసులకు కక్కుర్తి పడి వికె ఆర్ వై కాలనిలో ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలు నిర్మిస్తుంటే విద్యుత్ మీటర్లు సరఫరా చేతున్నారు, కాసు కొట్టు మీటర్ పట్టు అంటూ వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ భూమి అక్రమణ కు గురై వందల సంఖ్య లో అక్రమ కట్టడాలు విచ్చలవిడిగా నిర్మిస్తుంటే అధికారులకు తెలియదా, అధికారులకు తెలియకనే వందల సంఖ్య ల్లో కొంత కాల వ్యవధిలోనే అక్రమ కట్టడాల నిర్మాణం 30 ఎకరాల విస్తరణ లో జరుగునా రెవిన్యూ అధికారులు లంచాల కు మరిగి నాయకుల కు బయపడి అక్రమ కట్టడాలకు సహరిస్తున్నారు అనడానికి" ఎ " మాత్రం సందేహం లేదు.ఇంత జరుగుతున్నా వార్త పత్రికల్లో వికె ఆర్ వై లో జరిగే అక్రమ కట్టడాలకు సంబందించి వార్తలు రాస్తుంటే చూస్తున్నట్టు లేదు. ఒకవేళ చూసిన తుతూ మంత్రాంగ వ్యవహరించడం ఆనవాయితీగా మారింది. అక్రమ కట్టడాలు ఆగాలంటే సహరిస్తున్న అధికారుల ను విధుల నుండి తొలిగించాలి. అక్రమ కట్టడాలు కడుతున్న వారి మీద కేసు పెట్టాలి . ప్రభుత్వ భూమిలో ఎలాంటి ఇంటి పట్టాలు పొందకుండానే అక్రమ కట్టడాలు నిర్మిస్తుంటే వారికి విద్యుత్తు మీటర్లు ఇస్తున్న విద్యుత్ అధికారులను విధుల నుండి తొలగించాలి అప్పుడే వికేఆర్వై కాలనీలో అక్రమ కట్టడాల గోడు ఆగుతుందని ఈ కట్టడాల వల్ల మా ప్రజలు ప్రశాంతతాను కోల్పోయి భయబ్రాంతు లకు గురవుతున్నామని వికె ఆర్ వై కాలనీ ఎస్టీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

## చేగుంట శివారులో రోడ్డు ప్రమాదం..

**చేగుంట, జనవరి13(శ్రీచక్ర) :**

రోడ్డు దాటడానికి ప్రయత్నిస్తున్న ఇద్దరి యువకులను వేగంగా వస్తున్న కారుడీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ దారుణ ఘటన మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రం శివారులో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. బీహార్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు యువకులు స్థానిక పరిశ్రమల్లో పనిచేస్తున్నారు. పరిశ్రమలో విధులు ముగిసిన తర్వాత 44 వ నెంబర్ జాతీయ రహదారిపై రోడ్డు దాటుతుండగా కామారెడ్డి వైపు నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు ఢీ కొట్టింది. ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు.

## డీ.ఆర్(కొడవలూరు. ధనంజయ రెడ్డి)దత్తత గ్రామాల్లో కోలాహలంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు





- డీ.ఆర్ చేతుల మీదగా గ్రామస్తులకు సంక్రాంతి కానుకలు అందజేత
- సంక్రాతి కానుకలు అందజేయడంతో సంతోషం వ్యక్తం చేసిన గ్రామస్థులు మీ బాగోగులే నా లక్ష్యం డీఆర్ !

**కోట, జనవరి 13 (శ్రీచక్ర) :**

డీ.ఆర్ దత్తత గ్రామాల్లో నివసించే ప్రజల బాగోగులే ముఖ్యం అంటూ వైసిపి రాష్ట్ర సీఈసీ సభ్యులు కొడవలూరు.ధనంజయ రెడ్డి దైనందిక రాజకీయ జీవిత చరిత్రలో ముందుకు సాగుతుండడం విశేషం. నిరంతరం తమ దత్తత గ్రామాల్లోని ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలన్నదే డీఆర్ లక్ష్యం.ఈ నేపథ్యంలోనే శనివారం కోట మండలంలోని మద్దాలి, మద్దాలికండ్రిగ, రుద్రవరం, ఊనుగుంటపాలెం, చంద్రశేఖరపురం,చిట్టేడు,కేశవరం గ్రామాల్లో సంక్రాంతి పండుగలను పురస్కరించుకుని డీ.ఆర్ పర్యటించారు.ఈ సందర్భంగా ఊనుగుంటపాళెం గ్రామంలో గొబ్బెమ్మ తల్లులకు 10 వేలు,గౌరమ్మ గుడికి 10 వేలు,పురుషులు ప్రత్యేకంగా 10 వేలు,పసుపు కుంకుమల ఖర్చు 15 వందల రూపాయలు చొప్పున ఆ గ్రామంలోనే 31 వెయ్యి 5 వందల రూపాయలును అందజేశారు.దీనితో ఆ గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.అదేవిధంగా గ్రామంలో పలు విషయాలపై గ్రామస్తులతో చర్చలు జరిపారు.అంతేకాకుండా మద్దాలి,మద్దాలి కండ్రిగ లో మరో 20 వేల రూపాయలను గొబ్బెమ్మ తల్లిలకు అందజేయడం జరిగింది. అదేవిధంగా చంద్రశేఖరపురం,చిట్టేడు గ్రామాల్లో కూడా గొబ్బెమ్మ తల్లిలకు సంక్రాంతి కానుకను అందజేయడం జరిగింది.అదేవిధంగా ఇటీవలన కేశవరం గ్రామంలో యాక్సిడెంట్ ప్రమాదంలో ఉల్లిపాయల.రత్నయ్య కుమారుడు ఉదయ్ సుమన్ చనిపోవడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించి మనో ధైర్యాన్ని నింపారు. అనంతరం కొడవలూరు. ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగలను కుటుంబాల సమేతంగా బాగా జరుపుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు చేవూరి.నాగేశ్వరరావు, ఎంపీపీ దాసరి.అంజమ్మ, వాకాడు ఏఎంసి డైరెక్టర్ గోనుపల్లి.మస్తాన్, పుట్టా.నారాయణ,శివరామ నాయుడు,తన్నమాల కోటారెడ్డి,భక్తవత్సల రెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, హనుమంతు రెడ్డి,తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు,డీ.ఆర్ అభిమానులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## వీరంపల్లిలో నాటు తుపాకీ కలకలం



**గూడూరు రూరల్, జనవరి13 (శ్రీచక్ర) :**

నాటు తుపాకితో సంచరిస్తున్న ఒకరుపై కేసు నమోదు తుపాకీ స్వాధీనం చేసుకొన్న పోలీసులు అక్రమంగా నాటు తుపాకీ కల్గిన ఒకరిపై మనుబోలు పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు.పొదలకూరు మండలంలోని యం ఆర్ ఓ కాలనీకి చెందిన శూరా అంకయ్య నాటు తుపాకీతో మండలం లోని వీరంపల్లి గ్రామంలో అనుమాస్పదంగా తిరుగుతున్నడనే సమాచారం మేరకు పొదలకూరు సి.ఐ రాంబాబు అక్కడకి చేరుకొని అంకయ్యను అదుపులోనికి తీసు కొని తుపాకిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లుగా ఆయన పేర్కొనారు. కేసు విచారణలో ఉంది.

## నేడు భారత్ న్యాయయాత్ర ప్రారంభం

- యాత్రలో పాల్గొననున్న సీఎం

**హైదరాబాద్, జనవరి13(శ్రీచక్ర) :**

సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు.నేటి నుంచి మణిపూర్‌లో ప్రారంభం కానున్న భారత్ న్యాయయాత్రలో పాల్గొని, అదే రోజున దావోస్ వెళ్లనున్నారు.దీంతో భర్తీ కావాల్సిన కౌన్సిల్ సభ్యుల ఎంపిక విషయంలో అధిష్ఠానంతో చర్చించి తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. అదేవిధంగా నామినేటెడ్ పదవుల విషయంలో కూడా కాంగ్రెస్ పెద్దలతో చర్చించి ఓ నిర్ణయం తీసుకోవాల్సి ఉండడంతో నిన్న మధ్యాహ్నం సీఎం హుటాహుటిన ఢిల్లీ వెళ్లారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, పార్టీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో సమావేశమై రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులను వివరించే అవకాశం ఉంది. అదేవిధంగా భర్తీ చేసేందుకు సిద్ధంగా ఉన్న రెండు గవర్నర్ కోటా ఎమ్మెల్సీలకు అభ్యర్థులను ఎంపిక చేయాల్సి ఉంది. మరొకవైపు ఎమ్మెల్యే కోటా కింద రెండు ఎమ్మెల్సీ పదవుల భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదలైనందున ఈ నెల 18వ తేదీలోపు నామినేషన్ వేయాల్సి ఉండడంతో అభ్యర్థుల ఎంపిక విషయంలో తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

## రాఖీ సావంత్ పిటిషన్ కొట్టివేత

రాఖీ సావంత్ చిక్కుల్లో పడింది. ఆమె దరఖాస్తు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటీషన్‌ను కోర్టు తిరస్కరించింది. ముంబైలోని దిందోషి కోర్టు ఆ పిటీషన్‌ను కొట్టిపారేసింది. జనవరి 8వ తేదీన జరిగిన విచారణలో అదనపు సెషన్స్ జడ్జి శ్రీకాంత్ వై భోంసలే ఆదేశాలు ఇచ్చారు. శుక్రవారమే ఆ ఆర్డర్‌కు చెందిన పూర్తి వివరాలు వెలుగులోకి వచ్చాయి. తన ప్రైవేటు వీడియోలను రాఖీ సావంత్ లీక్ చేసినట్లు ఆమె మాజీ భర్త అనిల్ దురానీ కోర్టులో కేసు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఐటీ చట్టంలోని సెక్షన్ల ప్రకారం సావంత్‌పై అంబోలీ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.








## రాచరికంలో భయపెట్టేలా సీన్స్

విజయ్ శంకర్, అప్సరా రాణి హీరోహీరోయిన్లుగా చిల్ బ్రోస్ ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్‌పై రూపుదిద్దు కుంటోన్న సినిమా'రాచరికం'. ఈశ్వర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. సురేష్ లంకలపల్లి కథ, కథనాన్ని అందిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. రీసెంట్‌గానే ఈ సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాలు జరిగాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన అప్డేట్‌ని మేకర్స్ వదిలారు. హీరోయిన్ అప్సరా రాణి పుట్టిన రోజు జనవరి 12 సందర్భంగా ఈ సినిమా నుండి ఆమెకు సంబంధించిన స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ చూస్తుంటే.. ఇప్పటి వరకు గ్లామర్‌కే పరిమితమైన అప్సరా రాణికి ఇందులో అద్భుతమైన పాత్ర లభించినట్టుగా కనిపిస్తోంది. కాళీ మాత ఉగ్ర రూపం దాల్చితే, రక్తంతో ఒళ్లంతా తడిసి ము÷-దద్దైతే ఎలా ఉంటుందో.. ఈ పోస్టర్‌లో అప్సరా రాణి అలా ఉన్నారు. ఈ పోస్టర్‌తో ఒక్కసారిగా సినిమాపై అంచనాలు పెంచేశారు. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించి మరిన్ని అప్డేట్స్ వస్తాయని చిత్రయూనిట్ అంటోంది. విజయ రామరాజు, శ్రీకాంత్ అయ్యంగార్, మహబూబ్ బాష, రూపేష్ మర్రాపు, ప్రాచీ థాకర్, లత, ఈశ్వర్ తదితరులు ముఖ్య పాత్రలను పోషిస్తోన్న ఈ సినిమాకు వెంగి సంగీతాన్ని అందిస్తుండగా.. ఆర్య సాయి కృష్ణ కెమెరామెన్‌గా పని చేస్తున్నారు. ప్రస్తుతం అప్సరా రాణికి సంబంధించిన ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నెటిజన్లు కూడా పాజిటివ్‌గా స్పందిస్తుండటం విశేషం.



## కమల్ మరో సినిమాతో రెడీ

ఉలగనాయగన్ కమల్ హాసన్ మరో సినిమాకు సైన్ చేశారు. చాలా గ్యాప్ తర్వాత వచ్చిన 'విక్రమ్' సినిమా కమల్ హాసన్‌లో ఎనర్జీని నింపడంతో.. ఇక వరసగా సినిమాలు చేస్తానని ప్రకటించిన ఈ యూనివర్సల్ స్టార్.. చెప్పినట్లుగానే వరసగా సినిమాలు చేసేందుకు రెడీ అవుతున్నారు. ప్రస్తుతం దిగ్గజ దర్శకుడు మణిరత్నం డైరెక్షన్‌లో మోస్ట్ అవైటెడ్ గ్యాంగ్ స్టర్ యాక్షనర్ 'థగ్ లైఫ్' చేస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ జరుపుకుంటోంది. మరోవైపు కమల్ హాసన్ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ కు సంబధించిన ఓ క్రేజీ అప్డేట్ ఇచ్చారు. ప్రముఖ యాక్షన్ కొరియోగ్రాఫర్లు అన్బరివ్(అన్బుమణి, అరివుమణి) దర్శకత్వం వహిస్తున్నట్లుగా అధికారికంగా ప్రకటించారు. ఈ విషయాన్ని కమల్ హాసన్ తెలియజేస్తూ.. 'ఇద్దరు ప్రతిభావంతులు, వారి కొత్త అవతార్‌లో దర్శకులుగా చేరడం గర్వంగా ఉంది. మాస్టర్స్ అన్బరివ్ రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్‌కి తిరిగి స్వాగతం' అని ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఆయన చేసిన ఈ ట్వీట్ వైరల్ అవుతోంది.కమల్ హాసన్, ఆర్ మహేంద్రన్ తమ రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే మేకర్స్ తెలియజేయనున్నారు.



## కల్కి మూవీపై భారీ అంచనాలు

ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న సైన్స్ ఫిక్షన్ చిత్రం 'కల్కి 2898 ఏడీ' నిర్మాణ దశ నుంచే పాన్ ఇండియా స్థాయిలో ఆసక్తినిరేకెత్తిస్తున్నది. భారతీయ పౌరాణిక ఇతిహాసాల స్ఫూర్తితో ఫ్యూచరిస్టిక్ సైన్స్ ఫిక్షన్ కథాంశంతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్, దీపికాపడుకోన్ వంటి అగ్ర తారలు ఈ సినిమాలో భాగం కావడంతో దేశ వ్యాప్తంగా క్రేజ్ ఏర్పడింది. ఈ చిత్రాన్ని మే 9న విడుదల చేయబోతున్నట్లు నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్ ప్రకటించింది. ఈ సందర్భంగా శకొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. నిర్మాత సి.అశ్వనీదత్ మాట్లాడుతూ 'మే నెల 9వ తేదీ మా సంస్థకు సెంటిమెంట్. మేము తెరకెక్కించిన 'జగదేకవీరుడు అతిలోక సుందరి' 'మహానటి' 'మహర్షి' చిత్రాలు అదే తేదీన విడుదలైన అపూర్వ ప్రేక్షకాదరణ సొంతం చేసుకున్నాయి. ఆ సెంటిమెంట్‌ను పునరావృతం చేస్తూ 'కల్కి' చిత్రాన్ని వేసవిలో విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్నాం' అన్నారు. కొద్ది మాసాల క్రితం విడులద చేసిన ఈ చిత్ర టీజర్ గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన లభించింది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ జరుపుకుంటున్నది.

## విడుదలకు సిద్ధంగా తంత్ర చిత్రం




అనన్య నాగళ్ల, ధనుష్ రఘుముద్రి, సలోని, టెంపర్ వంశీ, మీసాల లక్ష్మణ్ ముఖ్యపాత్రల్లో నటించిన సినిమా 'తంత్ర'. ఫస్ట్ కాపీ మూవీస్, బీ ద వే ఫిల్మ్స్, వైజాగ్ ఫిల్మ్ ఫ్యాక్టరీ బ్యానర్లపై చిత్రీకరించిన ఈ సినిమా నుంచి ఫస్ట్ సాంగ్‌ను కథానాయిక పాయల్ రాజ్‌పుత్, అనసూయ విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ.. 'గతంలో ఎన్నో అద్భుతమైన పాటలు పాడిన అనురాగ్ కులకర్ణి గారు ఈ సాంగ్ పాడటం చాలా ప్లస్ అయింది. టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. తంత్ర రహస్యమేమిటన్నది ఉత్కంఠను పంచుతుంది. కథలోని మలుపులు ఆకట్టుకుంటాయి. త్వరలో ట్రైలర్‌ను రిలీజ్ చేస్తాం' అన్నారు. ఈ సినిమాకు కెమెరా: సాయిరాం ఉదయ్, విజయ్ భాస్కర్ సద్దాల; సంగీతం: ఆర్ఆర్ ధృవన్; సాహిత్యం: అలరాజు; నిర్మాతలు: నరేశ్‌బాబు పి, రవిచైతన్య; రచన-దర్శకతం: శ్రీనివాస్ గోపిశెట్టి.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**